# ప్రజల సౌకర్యార్థం ఆరోగ్యశ్రీ సేవలు



తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
మంగళవారం 18 మార్చి 2025
పేజీలు-17

## లోకల్ బాడీ ఎన్నికల కోసం
# కమలం ప్లాన్



హైదరాబాద్

భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. త్వరలో జరిగే ఈ ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కానుంది. మొన్న జరిగిన రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ విజయం సాధించడంతో రెట్టింపు ఉత్సహాంతో ముందుకు సాగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాధిస్తే వచ్చే సాధారణ ఎన్నికల వరకు పార్టీ మరింత బలోపేతమవుతుందని అధిష్టానం భావిస్తుంది. పట్టు ఉన్న ప్రాంతాల్లో మరింత ఫోకస్ పెట్టి భారీ విజయాలు సాధించాలని ప్లాన్ చేస్తుంది. అందులో భాగంగానే ఇప్పటి నుంచే వివిధ సమావేశాలతో పార్టీ నేతలు బిజీ బిజీ అవుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇప్పటికే బీజేపీ బలంగా ఉంది. ఇక్కడ ప్రతి ఎన్నికల్లో.. ఓటింగ్ శాతాన్ని గణనీయంగా పెంచుకుంటు వస్తుంది.. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ఉమ్మడి జిల్లాలో ఒక్క సీటు గెలవకున్నా.. ఓటింగ్ శాతం భారీగా పెరిగింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల్లో.. ఇటు టీచర్స్ తో పాటు పట్టభద్రుల ఎన్నికల్లో భారీ విజయం సాధించింది. ఉత్తర తెలంగాణపై ప్రభావం ఉండే ఈ ఎన్నికల్లో బీజేపీ గెలవడంతో.. పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ నింపింది. ఇదే ఉత్సాహంతో.. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించాలని.. అధిష్టానం ప్లాన్ చేస్తుంది. రిజర్వేషన్ తో సంబంధం లేకుండా.. ప్రతిచోట పార్టీని బలోపేతం చేసి.. విజయం సాధించే విధంగా క్యాడర్ ను సమాయత్తం చేస్తుంది. అందులో భాగంగానే.. ప్రతి మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన నేతలకు.. బాధ్యతలు అప్పగిస్తున్నారు. అయితే.. అవసరం ఉన్న చోట? చేరికలను ప్రోత్సహించాలని నేతలు చెబుతున్నారు. ఇప్పటికే.. గ్రామ స్థాయిలో.. పార్టీ బలహీనంగా ఉంది. ఆలాంటి ప్రాంతాల్లో.. ఇతర పార్టీలకు చెందిన నేతలను చెర్పించుకునే విధంగా ప్లాన్ చేస్తున్నారు. అన్ని స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పట్టు ఉన్న ప్రాంతాల్లో మరింత పట్టు సాధించాలని వ్యూహాన్ని రూపొందిస్తున్నారు. అదే విధంగా స్థానిక సమస్యలను ఫోకస్ పెట్టి.. ఉద్యమాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.. కేంద్ర మంత్రి బండి సంజయ్ తరుచూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. మెజారిటీ స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంతో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నారు. ఇప్పటి నుంచే బీజేపీ కీలక నేతలు బూత్ వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రతి బూతులో 51 శాతం ఓట్లు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఎన్నికల గురించి ఆలోచించకుండా.. రేపే ఎన్నికలు ఉన్నట్లు పని చేయాలని క్యాడర్ కి నేతలు పిలుపునిస్తున్నారు.. అదే విధంగా అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమైన నేత వారంలో ఒక్కసారి.. కార్యకర్తల సమావేశంలో పాల్గొనాలి. ముఖ్యంగా గ్రామ స్థాయిలో ఎక్కువ పర్యటనలు ఉండే విధంగా ప్లాన్ చేశారు. ముందుగా.. సర్పంచ్ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో.. గ్రామాల్లో బలమైన నేతలను గుర్తించే పనిలో ఉన్నారు.

## నేరం జరిగిన ఏడాది వ్యవధిలోనే
# వేగంగా విచారణ పూర్తి

**కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో అకారణమైన తాత్కాలిక ఆవేశంలో తోటి కార్మికుడిని చంపిన కేసులో నిందితుడికి జీవితఖైదు శిక్ష విధింపు**

**విచక్షణ మరిచి క్షణికోద్రేకంతో చేసే నేరాలతో జీవితాలు నాశనం: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్**

కీసర/మార్చి/17(ప్రజా జ్యోతి)

కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని గోధుమకుంట గ్రామ పరిధిలో ఒక కోళ్ల పెంపకం కేంద్రంలో పనిచేస్తున్న కార్మికుల మధ్య చెలరేగిన అర్థ రహితమైన గొడవ మూలంగా ఒక వ్యక్తి ప్రాణం పోయిన సంఘటన %జతీ.చీా%:163/2024 కేసులో నిందితుడికి మల్కాజ్ గిరి కోర్టు సోమవారం జీవిత ఖైదు శిక్ష విధించింది . కేసు యొక్క ముఖ్య - మిగతా2లో



# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సుధీర్ రెడ్డి పై ఏసీపీ, సీఐలకు ఫిర్యాదు**

**ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన..**

**పోలీస్ స్టేషన్లో కంటనీరు పెట్టిన కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ ని కించపరుస్తూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన అసభ్య, పదజాల వ్యాఖ్యలపై ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ సుజాత నాయక్. కొంత కాలంగా ఎమ్మెల్యే వేధింపులకు మాట్లాడుతున్నారని, ఇప్పుడు మాటలతో అవమానిస్తున్నాడని పోలీస్ స్టేషన్లో - మిగతా2లో



## నేరం జరిగిన ఏడాది వ్యవధిలోనే వేగంగా విచారణ పూర్తి

-మొదటిపేజీ తరువాయి

వివరాలు పరిశీలిస్తే, గత ఏడాది మార్చి పదవ తేదీన, కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని గోధుమకుంట గ్రామ పరిధిలో సూర్ ఫీడ్ సెంటర్ కోళ్ల ఫారంలో పనిచేసే ఒరిస్సాకు చెందిన దినసరి కార్మికులైన మృతుడు బబ్లూ బడా నాయక్, నిందితుడు కబిచంద్ర కు మధ్య కోడి పిల్లలను సరఫరా చేసే డీసీఎం నుండి వాటిని దింపుతున్న సమయంలో తగాదా జరిగింది. సదరు మృతుడికి నిందితుడికి మధ్య గతంలో కూడా కోళ్ల ఫారంలో పనిచేసే సమయంలో నిందితుడి వ్యవహార శైలి వలన అతడిని సరిగా పని చేయమని హతుడు చేసిన సూచన ఫలితంగా తగాదా జరిగింది. ఈ గొడవలను మనసులో ఉంచుకున్న నిందితుడు కబిచంద్ర అదే రోజు సాయంత్రం మృతుడి ఇంటికి వెళ్లి ఉద్దేశపూర్వకంగానే గొడవ పెట్టుకుని, దుర్భాషలాడుతూ మృతుడి కుటుంబ సభ్యులు అడ్డుపడుతున్నప్పటికీ పట్టరాని ఆవేశంలో అప్పటికే తనతో తీసుకువెళ్లిన ఒక కత్తితో మృతుడి కడుపులో పొడవడం జరిగింది. బలమైన కత్తిపోటుకు గురవడంతో తక్షణమే నేలకొరిగిన బబ్లు నాయక్ ను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు.

ఈ ఘటన గురించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు %ఖ/రా% 302, మరియు కీసర స్టేషన్ %రాజ చీశీ%: 654/2024 ప్రకారం కేసు నమోదు చేసిన అనంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కేసు విచారణ ప్రారంభం కాగా, సీఐ వెంకటయ్య గారు ఈ కేసు విచారణను నిష్పక్షపాతంగా, వేగవంతంగా నిర్వర్తించి, పక్కా సాక్ష్యాధారాలను సేకరించి కోర్టు ముందు ఉంచడం జరిగింది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యాదగిరి వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాల పరిశీలన అనంతరం మల్కాజ్ గిరి కోర్టు న్యాయమూర్తి బాలభాస్కర్ ఈ కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్ష రూ. 1000/- జరిమానా విధించడం జరిగింది

అర్థరహితమైన ఆవేశం ప్రమాదకరం: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

నేరం జరిగిన ఏడాది సమయంలోనే నిష్పాక్షికంగా, వేగవంతంగా కేసు విచారణ జరిపి నిందితుడికి శిక్ష పడేలా చేసిన అధికారులను కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ ఈ సందర్భంగా అభినందించారు. మనిషి ప్రాణం ఎంతో అమూల్యమైనదని, అకారణమైన ద్వేషాలతో, క్షణికోద్రేకంతో విచక్షణను మరచి ఇతరుల ప్రాణాలను తీసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టబోమని, వారికి చట్టపరంగా గరిష్ట శిక్షను విధించేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ వ్యక్తులు తాత్కాలిక ఆవేశాలకు లోనుకాకూడదని, చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని సూచించారు. రాచకొండ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, నేరస్తులకు చట్ట ప్రకారం శిక్షలు విధించేందుకు సాంకేతిక పరమైన ఆధారాల సేకరణ నిష్పక్షపాతమైన, వేగవంతమైన విచారణ విధానాల ద్వారా బాధితులకు తగిన న్యాయం అందించడానికి కృషి చేస్తున్నామని కమిషనర్ తెలిపారు.

## ఆర్గానిక్ ఐస్ క్రీమ్ ప్రారంభించిన మురళీ మోహన్

**హైదరాబాద్ :** మన దేశంలోనే మొట్టమొదటి, ఏకైక ఆర్గానిక్ క్రీమరీ అయిన ఐస్బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ తన సేవలను కేపీహెచ్ బీలో రెండో ఔట్ లెట్ ను ప్రారంభోత్సవానికి సినీ నటుడు మురళీ మోహన్, ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. సీబీఐ మాజీ జేడీ వి.వి లక్ష్మీనారాయణ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఐస్బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ ఫౌండర్ సుహాస్ తో పాటు పలువురు ప్రముఖులు ఓపెనింగ్ సెరిమోనీకి పాల్గొన్నారు. ఏ2 దేశీ ఆవు పాలు, ఆర్గానిక్ యెల్లో బటర్ తో పాటు సహజసిద్ధమైన తీపి పదార్థాలైన ధాగా మిశ్రీ, కొకనట్ షుగర్, బెల్లం వంటి వాటితో రుచికరమైన మనసుదోచే ట్రీట్ ను అందిస్తోంది. గోంధ్ గమ్ ఎ గ్వార్ గమ్ తో పేటెంట్ పొందిన ప్రిజర్వేటివ్-రహిత ఫార్ములాతో ఐస్ బర్గ్ ప్రతి స్కూప్ లో అత్యంత నాణ్యమైన, ఆరోగ్యకరమైన టేస్ట్ ను ఆస్వాదించొచ్చు.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

-మొదటిపేజీ తరువాయి

కంటతడి పెట్టిన కార్పొరేటర్ సుజాత నాయక్.ఎల్బీనగర్ లోని అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద సుధీర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసినారు కాంగ్రెస్ నాయకులు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చిత్రపటాన్ని చెప్పులతో కొడుతూ ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే డౌన్.. డౌన్.. అంటూ నినాదాలు చేశారు. సుధీర్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ కేసును నమోదు చేయాలని, ఎమ్మెల్యే ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా

బానోతు సుజాత నాయక్ మాట్లాడుతూ గిరిజన మహిళనైన నాకు ఇంత అవమానమా పరుస్తారా

నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తూ, నా కుటుంబాన్ని బజార్లో పడేస్తూ సుధీర్ రెడ్డి ఇంత నీచంగా మాట్లాడతావా నన్ను, మా కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గురి చేశాడని ఆరోపించారు. ఏం మేము రాజకీయాల్లో రావద్దా ఉండొద్దా గిరిజన బిడ్డనని ఇంత అలుసుగా మాట్లాడతావా ఎస్సీ ఎస్టీ లు అంటే ఇంత చులకనా సుధీర్ రెడ్డి, నీవు అహంకారం తో మాట్లాడితే మేము పడలా అని అన్నారు ఎక్కడో మన్సూ రాబాద్ డివిజన్లో జరిగిన కార్యక్రమంలో నన్ను ఉద్దేశించి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడడం ఏమిటీ అని అన్నారు

నాకు న్యాయం జరిగేంతవరకు.. సుధీర్ రెడ్డిని వదిలిపెట్టను. ఎల్బీనగర్లో నీ ఆటలు సాగుతలేవని, ఇంత దిగజారుడు మాటలు మాట్లాడుతున్నావు. సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ కమిషన్, పోలీసులకు ఫిర్యాదు చేశాను . చట్ట ప్రకారం సుధీర్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వారు నాకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాను. నాకు జరిగిన ఈ అవమానం మరో గిరిజన మహిళకు జరగవద్దని.. ఇలా అహంకారంతో మాట్లాడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాను. సుధీర్ రెడ్డి కేసు పై నమోదు చేసి అరెస్టు చేసేంతవరకు ఊరుకునేది లేదు.

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన సిగ్గుచేటు అని జిహెచ్ఎంసి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి విమర్శించారు.

. మనసురాబాద్ లో జరిగిన గొడవకు సుజాత నాయక్ ఏం సంబంధం అని ప్రశ్నించారు. తోటి కార్పొరేట్ అయిన సుజాత నాయక్ గారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఒకవైపు అసెంబ్లీ నడుస్తుంటే అక్కడికి వెళ్లకుండా సుధీర్ రెడ్డి రోడ్లపై చిల్లర కొట్లాటలు చేస్తున్నాడని విమర్శించారు. బీజేపీ – బీఆర్ఎస్ వాళ్ళ చిల్లర గొడవలను కాంగ్రెస్ కు అంటిస్తున్నారని విమర్శించారు.

విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి , మంత్రుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సుధీర్ రెడ్డిని అరెస్టు చేసే అంతవరకు వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

మహిళా నాయకురాలు రాజేశ్వరి తదితరులు మాట్లాడుతూ.. సుధీర్ రెడ్డిని అరెస్టు చేసేంతవరకు వదిలిపెట్టేది లేదని.. ఆయన ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్, చెన్నగోనీ రవీందర్ గౌడ్, కుట్ల నర్సింహా యాదవ్, డైరెక్టర్లు బుద్ద సత్యనారాయణ, పాశం అశోక్ గౌడ్ నేలపాటి రామారావు, డీసీసీ అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మహిళా నాయకురాళ్ళు కళ్లెం సుజాత రెడ్డి, అక్కనపల్లి రాజేశ్వరి, రజినీరావు, వసంత, భాను, అనసూయ, మణి శ్రీ మమత, నాయకులు దాము మహేందర్ యాదవ్ తోకటి కిరణ్, గోపాల్ ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, ఉమేష్ గౌడ్, గణేష్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఒరుగంటి నరేష్, రవీందర్ గౌడ్,కారుకొండ శివకుమార్, జక్కా సందీప్ , ఎస్కే మున్నా తదితరులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో శివ పార్వతుల కళ్యాణం

### శ్రీ లలితామాత ఆలయంలో ముగిసిన వేడుకలు

**జగిత్యాల:** జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత శ్రీ లలితామాత ఆలయంలో సోమవారం శివ పార్వతుల కళ్యాణాన్ని బ్రహ్మర్షి తీగుళ్ల విషు శర్మ ఘనంగా నిర్వహించారు.ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో శివ పార్వతుల కళ్యాణం భక్తి శ్రద్ధలతో వేద బ్రాహ్మణోత్తములు జరిపించగా మహిళలు, భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో శివనామా స్మరణ చేస్తూ తిలకించారు.రెండు రోజుల పాటు జరిగిన వేడుకలు వాస్తు శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబీ వేణుగోపాలా చార్య కౌశిక పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ తీగుళ్ల విషు శర్మ నేతృత్వంలో, ఆలయ ఫౌండర్ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, ఆలయ కమిటీ, ట్రస్టీ సభ్యుల సమక్షంలో వార్షికోత్సవ వేడుకలు ముగిశాయి.అమ్మవారిని భక్తులు, సుహాషిణిలు దర్శించుకుని భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో శ్రీ చక్రాలకు మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.సోమవారం దేవాలయంలో ఉదయం గణపతి పూజ,పుణ్యాహవచనం,రక్షాబంధనంవంటి కార్యక్రమాలు నిర్వహించిన పండితులు శివ పార్వతుల కల్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా జరిపించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాలెపు అజయ్ శర్మ,దేవాలయ కమిటీ సభ్యులు, ట్రస్టీ సభ్యులు వుటూరి శ్రీనాథ్,పాంపట్టి రవీందర్, జిల్లా ప్రభాకర్, మార రాజేశం, వుటూరి కళ్యాణి, పాంపట్టి సులోచన, పెద్ది అశ్విని, అర్చన, వనజ, మహేందర్, భక్తులు,మాతలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతతో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 35 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, ఆర్డీఓ లు మధు సుధన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ షాదాబ్ హకీమ్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలి::

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### పదవి విరమణ పొందుతున్న హోం గార్డు రాములు కి ఆత్మీయ వీడ్కోలు

**జగిత్యాల :** పదవి విరమణ పొందిన అనంతరం మీరు కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 25 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రాములు ను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, ఆర్.ఐ కిరణ్ కుమార్,ఆర్ ఎస్సై సుమన్ పాల్గొన్నారు..

# కాంగ్రెస్ వి మాటలెక్కువ..చేతలు తక్కువ మాజీ వైస్ ఎంపిపి, బిఆర్ఎస్ నేత మంద బాల్ రెడ్డి

మర్కూక్ మార్చి 17(ప్రజాజ్యోతి )

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని, కాంగ్రెస్ అంటేనే కరువుకు చిరునామా అని బిఆర్ఎస్ నేత, మాజీ వైస్ ఎంపిపి మంద బాల్ రెడ్డి ఆరోపించారు. సోమవారం మర్కూక్ లో విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆరోపించారు. సీఎం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు గాలికి వదిలి గాలి మాటలతో పబ్బం గడుపుతుందని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక కార్యదర్శిలకు నిర్వహణ భారంగా మారిందని, కార్యదర్శిలు అప్పులు చేసి పనులు చేయాల్సిన పరిస్థితి దాపురించిందని వాపోయారు. ట్రాక్టర్లకు డీజిల్ లేక చెత్త సేకరణ సరిగా చేయడం లేదని, దీంతో ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒకసారి కూడా పంటలు ఎండలేదని, పచ్చని తెలంగాణ కేసీఆర్ చేశారని గుర్తు చేశారు. పచ్చని తెలంగాణ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కరువు తెలంగాణగా మారుతుందని వివరించారు. రైతు భరోసా కొంతమంది రైతులకు ఇచ్చి చేతులు దులుపుకున్నారని , రైతు ప్రభుత్వం అంటూ కాంగ్రెస్ నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతు ప్రభుత్వం కాదని రాబంధుల ప్రభుత్వమని ఆరోపించారు. అడబిడ్డల పెళ్లికి తులం బంగారం ఇస్తామని చెప్పి నేటికి ఒక అడబిడ్డకు కూడా బంగారం అందించిన పాపాన లేదన్నారు. మహిళల ను కోటీశ్వర్లను చెస్తామని మాటలే తప్ప చేసింది లేదన్నారు. కరెంటు సమస్యలు ప్రారంభం అయ్యాయని, రైతులకు మళ్లీ పంటపొలాల కాడ కరెంటు కోసం కవాలి ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ కట్టిన మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ప్రాజెక్టు కట్టింది లేదని, కనీసం కాల్వలు పూర్తి చేయడం లేదని , దీంతో గ్రామాల్లో చెరువు, కుంటలకు బోసిపోతున్నాయని ఆరోపించారు. పొద్దున లేచినప్పటి నుండి రాత్రి వరకు నోరు తెరిస్తే అబద్దాలు తప్ప నిజాలు చెప్పింది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని, చేతల ప్రభుత్వం కాదన్నారు. ప్రజా వ్యతిరేకతను గుర్తించే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని విమర్శించారు.



# పాఠశాల విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యాలను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు ఎంతో ఉపయోగపడతాయి.

– శిక్షణ ఫౌండేషన్ మెంటర్ చిరంజీవి.

ధారూర్ మర్చి 17(ప్రజా జ్యోతి)

మండలం పరిధిలోని వివిధ పాఠశాలలో శిక్షణ ఫౌండేషన్ నిర్వహించినటువంటి క్విజ్ పోటీలను కేరెల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించినటువంటి క్విజ్ పోటీలకు వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. అందులో ప్రథమ స్థానంలో ఎంపీపీ ఎస్ ఏబ్బనూర్ ద్వితీయ స్థానంలో పాఠశాల ఎంపీపీఎస్ హరిదాస్ పల్లి తృతీయ స్థానంలో పాఠశాల అల్లిపూర్ వివిధ పాఠశాలలా నుండి వచ్చిన విద్యార్థులకు బేసిక్స్ లెవెల్స్ పెంచడం కోసం ఈ శిక్షణ ఫౌండేషన్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు శిక్షణ ఫౌండేషన్ గురించి మాట్లాడుతూ ఇలాంటి పోటీలు నిర్వహించడం విద్యార్థులలో సృజనాత్మక మైనటువంటి తెలివిని విద్యలో నైపుణ్యాలను విద్యార్థుల యొక్క స్థాయిలను తెలుసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని మరిన్ని ఇలాంటి పోటీల నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తు




కు భరోసా కల్పించాలని అలాగే శిక్షణ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చెన్నయ్య, శిక్షణ ఫౌండేషన్ సీనియర్ చిరంజీవి, మల్లేష్, రాజేందర్, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు. ధారూర్ ఎస్ఐ అనిత.





ధారూర్ మర్చి 17( ప్రజా జ్యోతి )

గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని ధారూర్ ఎస్ఐ అనిత అన్నారు. మండల పరిధిలోని మోమిన్ కుర్దు గ్రామంలో సోమవారం నాడు ధారూర్ ఎస్ఐ అనిత గ్రామ ప్రజలకు సీసీ కెమెరాలు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిత మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగు పడతాయని అలాగే రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు. గ్రామంలో ప్రధాన రహదారులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు అందరూ సహకరించాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనుమానితులు కాల్ చేస్తే బ్యాంకు వివరాలు తదితర వాటిని తెలియజేయవద్దని ఫోన్‌లలో ఓటిపి లు ఎవరికి చెప్పకూడదని పేటీఎం ఫోన్ పే ఈ కేవైసీ అప్డేట్ వివరాలను ఎవరికి చెప్పకూడదని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు వెంటనే డయల్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెండ్లిల్లు చేయాలని బాల్య వివాహాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడకూడదని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో పోలీసులకు సమాచారం అందించడానికి 100 డయల్ చేయాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలు చేసుకోకూడదని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం ఆరోగ్యశ్రీ సేవలు




సిద్దిపేట ప్రజాజ్యోతి:

ప్రజల సౌకర్యార్థం సిద్దిపేట పీపుల్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేయమని ఆసుపత్రి వైద్యులు కిషన్, మేనేజింగ్ డైరెక్టర్ తిరుపతి తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పీపుల్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుతం న్యూరో సర్జరీ, న్యూరాలజీ క్రిటికల్ కేర్ ,యూరాలజీ, పల్మోనోలజీ ,నెఫ్రాలజీ, కార్డియాలజీ సేవలు ఆరోగ్యశ్రీలో అందుబాటులో ఉన్నాయన్నారు. త్వరలో ఆర్థో, జనరల్ సర్జరీ ఆరోగ్యశ్రీ సేవలు కూడా అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. హైదరాబాద్ లాంటి మహానగరాలలో ఉండే కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా సౌకర్యాలు కల్పించామని, వెంటిలేటర్ సౌకర్యం కూడా కల్పించామని తెలిపారు. ఈ సదవకాశాన్ని సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలలో వైద్యులు పున్నం చందర్, దీపక్ జాదవ్, నిరంజన్ రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో ఆషా వర్కర్స్ కు వేతనాలు పెంచాలి

– ఆషాల పట్ల ప్రభుత్వ చిన్న చూపు తగదు

– సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్




జహీరాబాద్, మార్చ్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )

గ్రామీణ, కింది స్థాయిలో వైద్య సేవల్లో కీలక పాత్ర పోషించే ఆషా వర్కర్స్‌కు ఈ అసెంబ్లీ సమావేశాల్లో వేతనాలు పెంచాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ అన్నారు. సోమవారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసిన సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవల విషయంలో అనేక పనులు చేయించుకుంటుంది తప్ప, సమస్యలను పరిష్కారం చేయ కుండా, వేతనాలు పెంచడం లేదని అన్నారు. తక్షణమే వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు, లేనట్లయితే ఆందోళనను ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఆషా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు నందమ్మ, శ్యామల, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు నెలకు రూ.2,500, తులం బంగారం ఉట్టి మాటేనా



జహీరాబాద్, మార్చ్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం మేధాపల్లి తాజా మాజీ సర్పంచ్ ఝరాసంగం మండల యువ నాయకులు పరమేశ్వర్ పాటిల్ ఒక ప్రకటనలో మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ను మోసం చేసిందని శాసన మండలిలో ఎమ్మెల్సీ కవిత అడిగిన ప్రశ్నకు సమాధానంగా, మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ఇవ్వడం కుదరదు అని చెప్పడం ఏంటని యావత్ తెలంగాణ మహిళలకు నెలకు రూ. 2,500, కళ్యాణమస్తు కింద తులం బంగారం ఇస్తామని, గద్దె నెక్కినాక మోసం చెయ్యడం ఏంటని ప్రశ్నించారు. 15 నెలలైనా ఈ హామీలు ఎందుకు నిలబెట్టు కోవట్లేదని నిలదీశారు. రాష్ట్రంలో 51% ఉన్న మహిళలు ప్రభుత్వా నికి సరి అయినా సమయంలో బుద్ధి చెబుతారని, ఆడపిల్లల ఉసురు ఊరికే పోదని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని మండల యువ నాయకులు పరమేశ్వర్ పాటిల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## బిజెపితోనే బిసిల అభివృద్ధి

**– బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్**



జగదేవపూర్: మార్చి17(ప్రజాజ్యోతి)

దేశంలో అన్ని వర్గాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరిశంకర్ పేర్కొన్నారు. సోమవారం జగదేవపూర్ మండలం కొండపోచమ్మ ఆలయ ఆవరణలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో గొల్ల, కురుమ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నూతనంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే బీజేపీ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సబ్బండ వర్గాల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీలకు పెద్దపీట బీజేపీతోనే సాధ్యమవు తుందని, బిజెపి పార్టీలో బీసీలకు పెద్దపీట వేస్తున్నారని బీసీలంతా ఐక్యంగా ఉండాలని కోరారు. జిల్లాలో బిజెపి బలోపేతానికి సైని కుడిగా పని చేస్తానని, గొల్ల, కురుమ, బీసీల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకపోయి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఐలయ్య యాదవ్, సంఘం నాయకులు భాస్కర్, నర్సింలు, కరుణాకర్, రాజు, యాదగిరి, రాములు, రమేష్, బిక్షపతి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుడికి రావలసిన గ్రాడ్యుయేట్ ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

కూకట్ పల్లి, మార్చి 17 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం ప్రశాంత్ నగర్ ఇండస్ట్రీ ఏరియాలో "క్వాలిటీ ఇంజనీరింగ్ కంపెనీ"లో బాబర్ సింగ్ యాదవ్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు. కొన్ని అనివార్య కారణాల వల్ల క్వాలిటీ ఇంజనీరింగ్ కంపెనీలో విధులు మానేశాడు. బాబర్ సింగ్ యాదవ్ అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ 50,000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజ మాన్యాన్ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి బాబర్ సింగ్ యాదవ్‌కు రావలసిన గ్రాడ్యుయేట్ 50,000/- వేల రూపాయలు ఇప్పించాడు. కార్మికుడు బాబర్ సింగ్ యాదవ్, మాట్లాడు



తూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్ , జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**– అవగాహన ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

కూకట్ పల్లి, మార్చి 17 (ప్రజా జ్యోతి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ చెత్తను రోడ్ల పై వేయకూడదని సూచిస్తూ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జీహెచ్ఎంసీ, శానిటేషన్ అధికారి శ్రీనివాస్ రావు పారిశుధ్య సిబ్బంది తో కలిసి సోమవారం ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరూ వారి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వారానికి ఒకసారైనా తనిఖీ చేసుకుని మీ ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను తొలగించాలని అన్నారు. ముఖ్యంగా చెత్తను వీధుల్లోను, కాలువలోను, చెరువుల్లోనూ వేయ కుండా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికులకు సహకరించి, మీ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని రోగాల బారిన పడకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామ



కృష్ణ గౌడ్, పాండుగౌడ్, గుడ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, అగ్రవాసు, కైసర్, ఇస్మాయిల్, పోశెట్టి గౌడ్, వాలి నాగేశ్వరరావు, మహేష్, ఖలీమ్, రసూల్, రాజ్యలక్ష్మి, సౌందర్య, పుట్టం దేవి, జీహెచ్ఎంసీ అధికారులు శానిటేషన్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, ఎస్.ఆర్.పి నాయక్, మల్లేష్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**– మంచినీటి సమస్యపై జలమండలి జనరల్ మేనేజర్‌ను కలిసిన కార్పొరేటర్ సతీష్ గౌడ్**

బాలానగర్, మార్చి 17 (ప్రజా జ్యోతి) :

వేసవి కాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జలమండలి అధికారులకు సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్‌లో వివిధ కాలనీ మరియు బస్తీలో పర్యటిస్తున్నప్పుడు ప్రజల నుంచి మంచినీటి సరఫరా విషయంలో ప్రెషర్ సమస్య ఉందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సోమవారం కార్పొ రేటర్ పండాల సతీష్ గౌడ్ జలమండలి జనరల్ మేనేజర్ ప్రభాకర్‌ను కలిసి డివిజన్ లో గతంలో ఏ విధంగానైతే వాటర్ ప్రెషర్ తో వస్తుందో పైనుండి అదేవిధంగా డివిజన్ల వారిగా సప్లైలకు ఆటంకం లేకుండాలో ప్రెజర్ సమస్య రాకుండా




సమస్యని పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు జనరల్ మేనేజర్ ప్రభాకర్ స్పందిస్తూ ఏజీఎం, మేనేజర్లతో చర్చించి సమస్య తలెత్తకుండా ప్రెషర్‌తో కూడిన మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, సురేంద్ర నాయుడు, కిరణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి 54 దరఖాస్తులు. జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

- ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు
- కలెక్టరేట్కు వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం
- మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




సంగారెడ్డి మార్చ్ 17 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

ఈ వేసవిలో జిల్లాలోని వివిధ గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 54 మంది వివిధ సమస్యలపై దరఖాస్తులను అధికారులకు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత కలెక్టర్ అధికారుల నిర్దేశించి మాట్లాడారు. గ్రామ స్థాయిలో చేతి పంపులు, పబ్లిక్ వాటర్ సప్లై సిస్టం , మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతను నిరంతరం పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు శుద్ధమైన తాగు నీరు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిని అధికారులు నిరంతరం పరీక్షలు నిర్వహించాలన్నారు. పంచాయితీ రాజ్ అధికారులు, మునిసిపల్ అధికారులు, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా భూగర్భ జలాల అడుగంటి తాగునీటి సమస్య ఏర్పడితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ కు వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు వేసవి తాపానికి ఇబ్బంది పడకుండా స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కలెక్టరేట్ ప్రాంగణం లో అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డి ఆర్ ఓ పద్మజ రాణి, జడ్పీసీఈఓ జానకి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన పాలిటెక్నిక్ విద్యార్థినిలు

- కళాశాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయించడం పట్ల హర్షం



సంగారెడ్డి , మార్చ్ 17 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :=

సంగారెడ్డి పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులు కేటాయించినందుకు విద్యార్థులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ను, సంగారెడ్డి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి .పి. జానకి దేవి, ఆధ్వర్యంలో విద్యార్థులు కలిసి అభినందనలు తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో కళాశాలలో సిసి రోడ్డు నిర్మాణం, తాగునీటి సౌకర్యానికి ఆర్వో ప్లాంట్ నిర్వహణ, అభివృద్ధికి నిధులు ఇచ్చినందుకు విద్యార్థులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాలలో మౌలిక వసతులు ఏర్పాటుతో మెరుగైన విద్యా వాతావరణాన్ని అందిస్తాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రయోజనకరమైన ప్రతి అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి, ఈఈ, ఈ సెక్షన్ వి. ఇందిరా ప్రియదర్శిని. జనరల్ సెక్షన్ హెచ్ ఓ డి .ఎస్ ఎన్ పద్మావతి .ఈసీ సెక్షన్ ఇంచార్జ్ హెచ్ ఓ డి. విద్యాసాగర్ .డిపార్ట్మెంట్ మరియు. హాస్టల్ ఇన్చార్జి. శ్రీనివాస్ గౌడ్. జగదీశ్వర్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఇంకెంత మంది సామాన్యులు మోసపోయాక ప్రభుత్వ భూములను కాపాడుతారు

- ప్రజావాణిలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.



కుత్బుల్లాపూర్ మార్చ్ 17(ప్రజా జ్యోతి)

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో నేడు సిపిఐ నియోజకవర్గ బృందం కలెక్టర్ గౌతమ్ పోట్రు కలిసి గాజులరామారంలో మరియు కుత్బుల్లాపూర్ మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జాల గురించి వివరించి గత ప్రభుత్వ హాయంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా అయిందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ కబ్జాల నుండి ప్రభుత్వ భూములను కాపాడుతానని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర అయినప్పటికీ గాజులరామారంలో జరిగిన కబ్జాల పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల తిరిగి సర్వేనెంబర్ 307, 326 342, 329 లలో భూకబ్జాలు మొదలయ్యాయని వీటి వల్ల సామాన్య ప్రజలు మోసపోతున్నారని దీనికి కారణం రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే ఈ కబ్జాలు నేటికీ కొనసాగుతున్నాయని, కబ్జాలను అరికట్టాలంటే ముందుగా కబ్జాదారుల పైన క్రిమినల్ చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూములను కాపాడడానికి చుట్టు ఫెన్సింగ్ వేయాలని కలెక్టర్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఒకవేళ కబ్జాలను అరికట్ట లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని వాళ్లకు భూమి ఇస్తానని హామీ ఇచ్చిన మేరకు మేం పేద ప్రజలను డబ్బు లేని వారిని సమీకరించి కలెక్టర్ వారి వివరాలను ఇస్తామని వాళ్లకైనా ప్రభుత్వ భూమిని కేటాయిస్తే ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని,అదేవిధంగా పేద ప్రజలు కూడా సంతోషపడతారని కావున దీనిపైన ఏదో ఒక రకమైనటువంటి చర్యలు కచ్చితంగా తీసుకోవాలని వారు కలెక్టర్ని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వ భూములను కాపాడేంతవరకు సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కచ్చితంగా ఆ ప్రభుత్వ భూముల సంరక్షణ కోసం అతి త్వరలో చర్యలు తీసుకుంటామని, చుట్టూ ఫెన్సింగ్ వేస్తామని అవి కచ్చితంగా ప్రభుత్వం ఆధీనంలో ఉంటాయని అనవసరంగా ప్రజలు కబ్జాదారుల మాటలు విని లక్షలు ఇచ్చి స్థలాలు తీసుకొని మోసపోవద్దని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, మండల సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి, కోశాధికారి సదానంద్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, జంబులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



జగదేవపూర్: మార్చి 17 (ప్రజాజ్యోతి)

మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన హౌస్ వైరింగ్ ఎలక్ట్రిషన్ కొడకండ్ల సాయికిరణ్ గత ఎనిమిది రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. సోమవారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ సిద్దులు ఆధ్వర్యంలో యువకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం 50కేజీల బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సిద్దులు మాట్లాడుతూ అందరితో కలుపుగోలుగా ఉండే సాయికిరణ్ మరణించడం బాధాకరం అన్నారు. మిత్రుని కుటుంబానికి తమవంతుగా అందు కోవడానికి ఎంతోకొంత సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు ఉన్నారు.

## మా వార్డులో విద్యుత్ సమస్య పరిష్కరించండి

-ప్రజా వాణిలో వినతి పత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్ లావణ్య




తాండూర్ మార్చి 17ప్రజా జ్యోతి :

తాండూరు మున్సిపల్ పరిధిలోని వార్డ్ నెంబర్ 31లో ఏర్పడిన విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో 31వ వార్డు మాజీ కౌన్సిలర్ లావణ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో వార్డు ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ఉండడం కోసం చర్యలు తీసుకోవాల్సిందిగా కోరమన్నారు. దీంతో వార్డులోని కొన్ని ప్రదేశాలలో అదనపు స్తంభాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బంటారం భద్రేస్వర్, వార్డు ప్రజలు ఉన్నారు.

## నిరుపేదల పెన్నిధి... సీఎం సహాయ నిధి : మాజీ డిప్యూటీ మేయర్

కుత్బుల్లాపూర్ మార్చ్ 17(ప్రజా జ్యోతి)



నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకా నంద్ మంజూరు చేయించిన 37,500/- రూపాయల విలువగల "సీఎం సహాయనిధి" శివాని, ( రామచంద్రం) లబ్ధిదారులకు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్,సీనియర్ నాయకులు రవి కాంత్ చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు.

# ప్రజాపాలనకు నిదర్శనం ప్రజావాణి కార్యక్రమం

**– ప్రజావాణి కార్యక్రమానికి భారీగా తరలివస్తున్న ప్రజలు,సత్వరమే సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న అధికారులు**
**– వి.జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్**



శేరిలింగంపల్లి, మార్చ్ 17 (ప్రజాజ్యోతి): తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దిశనిర్దేశంలో అధికారులు అభివృద్ధి, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. సోమవారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హెచ్.ఎం. డబ్ల్యు. ఎస్.ఎస్.బి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి, కొండాపూర్, లింగంపల్లి, హాఫీజ్ పెట్ మరియు మాదాపూర్ డివిజన్ పరిధిలో తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మంజీర పైప్ లైన్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ పైప్ లైన్ పనులపై జీఎం,డిజిఎం ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,ప్రజలు,బస్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ మార్చ్ 17(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.. నియోజవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యల పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యలను సత్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అంటేనే సంక్షేమం,కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి, కాంగ్రెస్ అంటేనే జీవన ఉపాధికల్పన అన్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, యువజన నాయకులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# యాదవ మహాసభ కార్యదర్శిగా చిన్నాల శ్వేతా యాదవ్

**– మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అఖిలభారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన చిన్నాల శ్వేతా యాదవ్..1707**



సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .18 (ప్రజా జ్యోతి ) అఖిలభారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బోయిన్ పల్లికి చెందిన చిన్నాల శ్వేతా యాదవ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం బోయినపల్లి డైమండ్ పాయింట్ ఏషియన్ పెయింట్ కాలనీలోని ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ అఖిలభారత యాదవ మహాసభ లో కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అఖిల భారత యాదవ మహాసభ మహిళా విభాగాన్ని బలోపేతం చేయడమే తన లక్ష్యమని అన్నారు.వైద్యూలిగా విధులు నిర్వహిస్తూనే తెలంగాణ వ్యాప్తంగా వెనుకబడిన యాదవ మహిళలలో చైతన్యం తీసుకురావడమే ధ్యేయంగా పని చేస్తానని అన్నారు. తెలంగాణలోని వివిధ జిల్లాలలో యాదవ మహిళలు వెనుకబడి ఉన్నారని వారిని విద్య,ఆర్థిక, రాజకీయ రంగాలలో ఉన్నత స్థాయికి తీసుకురావడంలో తన వంతు కృషి చేశానని రాబోయే రోజులలో ఆ సేవలు మరిన్ని చేస్తానని అన్నారు. తెలంగాణలోని గ్రామీణ మారు మూల ప్రాంతాలలో యాదవ మహిళల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. తన సామాజిక వర్గంలో వెనుకబాటుకు గురైన మహిళలను గుర్తించి చైతన్య పరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీందర్ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యాదవ మహాసభ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌లు పాల్గొన్నారు.

# జాయింట్ ప్రిజర్వేషన్ ప్రోగ్రామ్‌ని ప్రారంభించిన అపోలో

**– కీళ్ల నొప్పుల చికిత్సలో మరో అధ్యాయం**



హైదరాబాద్,మార్చి 17, 2025: శస్త్ర చికిత్స అవసరం లేకుండానే కీళ్ల నొప్పులు మాయం చేసే కార్యక్రమాన్ని అపోలో ఆసుపత్రి యాజమాన్యం ఘనంగా ప్రారంభించింది. జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో మార్చి 17న ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి ఇది ఒక వరమనే చెప్పుకోవచ్చు. బాధితుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శస్త్రచికిత్స అవసరం లేకుండానే దీనిని రూపొందించారు. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్, వాపు సమస్యలు, స్నాయువు గాయాలతో బాధపడుతున్న రోగుల అవసరాల తీర్చేలా డిజైన్ చేశారు. అసౌకర్యం కలగకుండా, శస్త్ర చికిత్స అవసరం లేకుండానే నొప్పులను తగ్గించే విధంగా దీనిని రూపొందించారు. అన్ని వయస్సుల వారికీ ఉపయోగం. అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీత రెడ్డి మాట్లాడుతూ..."జాయింట్ ప్రిజర్వేషన్ ప్రోగ్రామ్ రోగికి సౌకర్యవంతంగా ఉండే చికిత్స. కీళ్ల నొప్పులతో బాధపడుతున్న అన్ని వయస్సుల వారికి ప్రయోజనం చేకూర్చేలా దీన్ని రూపొందించారు. ఇందులో భాగంగా టైలర్డ్ అడ్వైజ్, ట్రీట్మెంట్, థెరఫీస్, రీహాబిలిటేషన్ , పోషకాహారం, అవసరమైన ప్రత్యామ్నాయ చికిత్సలు– '3Ts' పై దృష్టి పెడుతుంది. బాధితులు కీళ్ల సమస్యల నుంచి బయట పడటంతో పాటు సుదీర్ఘకాలంపాటు ఆరోగ్యవంతమైన జీవనశైలితో గడిపేందుకు ఇది ఉపయోగపడనుంది. కీళ్ల పనితీరు మెరుగుపరిచి బాధితులను శక్తివంతులను చేయాలనే కృతనిశ్చయంతో మేంపని చేస్తున్నాం" అని అన్నారు. "కీళ్ల నొప్పుల నుంచి కాపాడటానికి ఈ నూతన కార్యక్రమం ఆర్థ్రోస్కోపిక్ పద్ధతులను చికిత్సలతో అనుసంధా నిస్తుంది. కీళ్ల పనితీరును మెరుగుపరచడం,పూర్తి కీలు మార్పిడి అవసరం లేకుండా సమస్య నివారించడంపై మేము దృష్టి సారించాం" అని అపోలో హాస్పిటల్స్ చీఫ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ – ఆర్థ్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ కె జె రెడ్డి అన్నారు. ఆర్థ్రోస్కోపీ – స్పోర్ట్స్ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్ రవితేజ రుద్రరాజు మాట్లాడుతూ.. "ఈ కార్యక్రమం అత్యాధునిక రీ జెనరేటివ్ చికిత్సలను సమగ్రమైన రీహాబిలిటేషన్, పోషకాహార పద్ధతులతో మిళితం చేసి సమగ్ర చికిత్స మార్గాన్ని అందిస్తుంది. తద్వారా కీళ్ల సమస్యలకు ముందుగానే ప్రభావవంతమైన చికిత్స అందేలా తోడ్పదుతుంది"అని అన్నారు. జాయింట్ ప్రిజర్వేషన్ ప్రోగ్రాంలో భాగంగా ప్లేట్‌లెట్–రిచ్ ప్లాస్మా చికిత్స, అత్యాధునిక స్టెమ్ సెల్ వినియోగం వంటి మార్గదర్శక పునరుత్పత్తి చికిత్సలతో పాటు అధునాతన ఆర్థోబయోలాజిక్ చికిత్సలను ఉపయోగించడం ద్వారా, రోగులు తమ కీళ్ల పనితీరును మెరుగ్గా నిర్వహించుకోవడానికి అవకాశం కల్పిస్తారు. ఇందులో కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీత రెడ్డి, సిడ్నీ రాయల్ ప్రిన్స్ ఆల్ఫ్రెడ్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్, ఆర్థ్రోస్కోపిక్ – మోకీళ్ల మార్పిడి నిపుణులు డాక్టర్ బ్రెట్ ఫ్రిట్స్, జూబ్లీ హిల్స్– అపోలో హాస్పిటల్స్ సీఈఓ తేజస్వి రావు, అపోలో హాస్పిటల్స్ చీఫ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ – ఆర్థ్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ కె జె రెడ్డి , అపోలో హాస్పిటల్స్‌లోని ఆర్థ్రోస్కోపీ – స్పోర్ట్స్ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్ రవి తేజ రుద్రరాజు, అపోలో హాస్పిటల్స్‌లోని సీనియర్ కన్సల్టెంట్–ఆర్థ్రోస్కోపీ – స్పోర్ట్స్ మెడిసిన్ డాక్టర్ కౌశిక్ రెడ్డి, షోల్డర్ సర్జన్ కన్సల్టెంట్ డాక్టర్ ప్రశాంత్ మేష్రామ్, ఫుట్ – యాంకిల్ సర్జన్ కన్సల్టెంట్ డాక్టర్ వరుణ్ కొమ్మాలపాటి పాల్గొన్నారు.

# సంతోషంగా బర్త్ డే సెలబ్రేషన్



కుత్బుల్లాపూర్,మార్చి17 (ప్రజా జ్యోతి): భౌరంపేట్‌లో నివాసం ఉంటున్న రాజశేఖర్, నర్సమాంబ దంపతులకు ఇద్దరు అబ్బాయిలు.ఫస్ట్ అబ్బాయి ఉత్విక్, సెకండ్ అబ్బాయి కార్తిక్. సోమవారం రోజున కార్తిక్ అబ్బాయి బర్త్ డే సంతోషంగా జరుపుకున్నారు.ముందుగా కేక్ కట్ చేసి బాబుకు తినిపించి అక్షంతలు వేసి హ్యాపీ బర్త్ డే అని విషెస్ చెప్పారు. తర్వాత మామయ్య భీంరాజ్, అత్తమ్మ అన్నపూర్ణ, అల్లుడు గున్నేష్, రాధ ,మరియు దగ్గర బందువులు, మిత్రుడు సత్య నారాయణ అందరూ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇంటికి వచ్చిన అందరికీ స్వీట్స్‌తో పాటు మీల్స్ అరేంజ్ చేశామని రాజశేఖర్ చెప్పారు.

# ప్రభుత్వం ఎంపీ డి.కె అరుణకు భద్రత పెంచాలి

**– బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీ కాంత్ రెడ్డి.**

నర్వ మార్చి 17 ( ప్రజా జ్యోతి )

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఎంపీ డీకే అరుణ నివాసంలో మొన్న రాత్రి ఓ అగంతుకుడు గుర్తుతెలియని వ్యక్తి అర్ధ రాత్రి ఇంట్లోకి చొరబడి సుమారు గంటన్నరకు పైగా గదులను తిరిగి పరిశీలించి సాఫీగా బయటికి వెళ్లడం అనేది ముమ్మాటికీ భద్రత లోపం,రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, తప్పితే ఇంకోటి కాదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి ఖండించారు. ఎంపీ డీకే అరుణకు భద్రతను పెంచి రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వము చర్యలు చేపట్టాల న్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో మహిళలకు భద్రత కరువైందని,మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు ఇంతటి హోదా కలిగిన మహిళ కే తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతను కల్పించలేక పోతే ఇక సామాన్య మహిళల కు,ప్రజలకు రాష్ట్రంలో భద్రత ఎక్కడిదని ప్రశ్నించారు. ఇంట్లో ప్రవేశించిన అనుమానాస్పద వ్యక్తి ఉద్దేశ్యం ఏమిటో నని,ఇంట్లో చిన్న పిల్లలు ఉండటంతో ఈ ఘటన మరింత బయాందోళనగా మారిందన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా లోపించాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పోలీస్ వ్యవస్థ పూర్తిగ చేతులెత్తేసిందని, మహిళలపై జరుగుతున్న దాడులను నివారిం చేందుకు ఎటువంటి సమర్థవం తమైన చర్యలు తీసుకోవడం లేదని,మహిళల భద్రతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ఇటువంటి సంఘటనలు పునరావృతము కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘటన పై సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వం ఎంపీ అరుణకి పటిష్ట మైన భద్రత కల్పించాల న్నారు.



# భూ వాతావరణాన్ని రక్షించేందుకు భూ వరాహస్వామి యజ్ఞం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 17 (ప్రజా జ్యోతి):

లోక కళ్యాణార్థం భూతాపాని వాతావరణాన్ని రక్షించేందుకు భూ వరాహస్వామి యజ్ఞాని పండితులు వేద మంత్రోచ్ఛరణలతో విజయ వంతంగా పూర్ణాహుతి నిర్వహించారు. సోమవారం నారాయణ పేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని అతి పురాతనమైన జాంబవంతులచే ప్రతిష్ఠించబడిన శ్రీ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం ఆలయ పూజారిప్రాణేష చారి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కుటుంబసభ్యులతో యజ్ఞ సంకల్పం చేయిశారు. భూ వాతావరణం ప్రజలకు అనుకూలంగా ఉండాలని వేసవి తాపాని తగ్గించాలని మఖ్తల్ పడమటి ఆంజనే యస్వామి దేవాలయంలో వంశపారం పర్య పూజారి ప్రాణేషచారి ఆధ్వర్యంలో యజ్ఞాని శృంగేరి పీఠం వేదపండిత శిక్షకుడి రాఘవేంద్ర చారి ఆధ్వర్యంలో యజ్ఞంను నిర్వహించారు. పూర్వకాలంలో పుడమిపై నివసిస్తున్న జనాన్నికి విషవాయువు ప్రకృతి వైపరీత్యాలు వేదించడం వల్లా వాటి నుండి ప్రజలను రక్షించి భూభారతాపాని తగ్గించేందు కోసం ఆది దేవుడు విష్ణుమూర్తి వరహావతారం ఎత్తి భూ



భారాని తగ్గించి ప్రజలను రక్షించాడని నాటి ఆచారం ప్రకారం ప్రస్తుతం భూ వాతావరణ పరిస్థితుల వల్లా ప్రజలు ఇబ్బందులు భూతాపాన్ని తగ్గించి జనానికి మంచి జరగాలని భూ వరాహరూప యజ్ఞాన్ని నిర్వహించారని ఈయజ్ఞాని పలు ప్రముఖ దేవాలయాలు నిర్వహిస్తు టారని వేద పండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ వడదెబ్బకు గురి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్


గద్వాల మార్చి 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి):



ప్రజలందరూ వడదెబ్బకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పని సరిగా పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సూచించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ హాల్‌లో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించే గోడ పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ,ప్రజలందరూ వడదెబ్బకు గురికాకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రోజూ తగినన్ని నీళ్ల త్రాగడం,నేరుగా ఎండ వేడిమి తాకకుండా జాగ్రత్తలు పాటించడం ముఖ్యమని చెప్పారు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకూడదని, ఈ సమయంలో శారీరక శ్రమ అవసరమైన పనులను నిర్వహించకూడదని తెలిపారు. బయటకు వెళ్లే అవసరం ఉంటే తల కప్పుకునే విధంగా గుడ్డలు,టోపీలు,గుడ్డ మఫ్లర్లు వాడాలని సూచించారు. మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల మధ్య వంట చేయకూడదని, ఎందుకంటే ఈ సమయంలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా ఉంటాయని తెలిపారు. లేత రంగుల నూలు దుస్తులు ధరించడం, ఆల్కహాల్, మత్తుపదార్థాలు తీసుకోవడం మానుకోవడం అవసరమని పేర్కొన్నారు. అధిక మసాలా ఉన్న ఆహారం తినకుండా, పోషకతత్వంతో కూడిన తేలికపాటి ఆహారం తీసుకోవాలన్నారు. శు భ్రమైన తాగునీటినే ఉపయోగించాలని, కూల్‌డ్రింక్స్,అధిక చక్కెర ఉన్న పానియాలు, కాఫీ, టీ వంటి పానీయాలను తగ్గించాలని సూచించారు. ఆసుపత్రుల్లో మరియు గ్రామాల్లో ఆశా వర్కర్ల వద్ద ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉన్నందున, అవసరమైన వారు దీన్ని ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. తీవ్రమైన వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే, సంబంధిత వ్యక్తిని వెంటనే 108 అంబులెన్స్ సహాయంతో దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు ,ఆర్డీవో శ్రీనివాస రావు ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సిద్దప్ప, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం

**– పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**



కుత్బుల్లాపూర్ మార్చ్ 17 (ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లిలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ తల్లి వార్ల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు దేవేందర్, సంజీవ్, రవీందర్, కిరణ్, పిఏసిఎస్ డైరెక్టర్లు మధుసూదన్, శ్రీనివాస్, కృష్ణ, దుండిగల్ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్, దుండిగల్ మున్సిపల్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు మహేష్, యాదగిరి, పవన్, నాయకులు చందన్, కుమార్, వెంకటేష్, రమేష్, రవి, అరుణ్, సాయి, శేఖర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు: కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, మార్చ్ 17 (ప్రజాజ్యోతి):

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల్లో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఇందిరానగర్ లోని మస్జీద్-ఈ- హజా దిలవర్ షా బేగం మస్జీద్ వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.సామూహిక నమాజ్ అనం తరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో రహీం భాయ్, షఫి భాయ్, అజ్జు భాయ్,సయ్యద్ నయీమ్, అఫ్జల్, ఖాసీం, మహమూద్, సత్తార్, సలీం, ఇక్బాల్, ఫరీద్, యూసుఫ్, నదీమ్, అహ్మద్, ఖలీల్, ముస్లిం సోదరుల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం

**- ప్రజావాణికి 30 దరఖాస్తుల స్వీకరణ**



**గద్వాల మార్చి 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు,ఆర్డిఓ శ్రీనివాసరావులతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు.వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు: షి టీమ్ పోలీసులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి17:**

నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం కోస్గి మండలంలోని, బోగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకుఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్యలు మాట్లాడుతూ. పాఠశాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల, కళాశాలలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని కోరారు. అలాగే ఇంటి నుండి పాఠశాలకు వచ్చి పోయే సమయంలో కొత్త వ్యక్తులను నమ్మరాదని అపరిచిత వ్యక్తుల పట్ల దూరంగా, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. స్కూల్లో, కాలనీలలో, బస్టాండ్ లో ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్‌కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు క్రీడలు ఆడాలని, క్రీడల వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు చురుకుదనం, లీడర్ షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం:జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు

**గద్వాల మార్చి 17 (ప్రజా జ్యోతిని ప్రతినిధి):**



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తెలిపారు.సోమవారము నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 10 ఫిర్యాదులు డి ఎస్పి వై మొగిలయ్య, ఆయా సర్కిల్ అధికారుల సమక్షంలో స్వీకరించి అధికారుల కు తగు సూచనలు ఇవ్వడం తో పాటు ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ,ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఐఎఫ్టియు కార్మిక సంఘం నాయకులు






- గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు వెంటనే చెలించాలి
- ప్రభుత్వం అభివృద్ధి పనులకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది
- కార్మికులకు మాత్రం డబ్బులు వేయడం లేదు
- ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోవడంతో సమస్యలు ఎదుర్కొంటున్న కార్మికులు

**గద్వాల( ప్రజా జ్యోతి) మార్చ్ 17:**

గద్వాల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బి యం,సంతోష్ కు ఐఎఫ్టియు కార్మిక సంఘ నాయకులు వినతి పత్రం అందజేసిన అనంతరం తెలంగాణ ప్రగతిశీలగ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జులకల్ మధు,జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్. మాట్లాడుతూ..గద్వాల్ జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు నాలుగు నెలల నుండి పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన ఫలితంగా డిసెంబర్ లో 139 కోట్లు విడుదల చేయగా కొన్ని నెలలకే సరిపోగా మళ్లీ యధావిధిగా రెండు మూడు నెలలుగా పెంటింగ్ లోమిగిలిపోయి, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు ఇచ్చేది 9500 రూపాయలు.అది కూడా నెల నెల ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీ వర్కర్లకు పూట గడవని పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం డిసెంబర్ నుంచి నేరుగా వర్కర్స్ అకౌంట్లో జమ చేస్తామని చెప్పినా,మూడు నెలలు గడచిన రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్కరికీ అకౌంట్లో డబ్బులు పడలేదు రోజు పనిచేసే శ్రమజీవులకు కడుపునిండా తిండి ఉండాలి కనీస అవసరాలు తీరాలంటే పైసలు అవసరం.పని చేస్తూ చేయించుకున్న ప్రభుత్వాం జీతాలు ఇవ్వకపోతే శ్రామిక వర్గం కష్టాలను తీర్చే వారే లేరని అర్థమవుతుంది,ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొర పెట్టుకున్న చెవిటి వాని ముందు శంఖం వుదిన చందంగా ఉందన్నారు కొన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు చెక్కులు రాసిచ్చిన నెలలో తరబడి ఎస్ టి ఓ ఆఫీసులో రాకపోవడం ఈ కుబేర్ అకౌంట్లో వేసిన అది ఇప్పటికి ఓపెన్ కాదు.ఈ కుబేరుడు అకౌంట్లో ఉన్న చెక్కుల్ని వెంటనే ఓపెన్ చేసి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం నెలల తరబడి జీతాలు లేని కార్మికుల బతుకులు ఎలా ఉంటాయో ఉన్నంత అధికారులకు రాష్ట్రాన్ని పాలిస్తున్న ప్రభుత్వాది నేతలకు అర్థం కాకపోవడం శోచనీయం ఒకపక్క కోట్లాది రూపాయలు అభివృద్ధి పనులకోసం, పెట్టుబడిదారుల కోసం ఖర్చు చేస్తున్న ప్రభుత్వం కాయ కష్టం చేసే చిన్న ఉద్యోగులపై కనికరం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. జీతాలు ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా కార్మికుల కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఎంఎల్, న్యూ డెమోక్రసీ, పార్టీ జిల్లా నాయకులు, బీరెల్లి దానయ్య, ఆంజనేయులు గౌడ్, వెంకటేష్, గంజిపేట కోళ్ల అంజి, పచ్చర్ల తిమ్మప్ప, మల్లెం దొడ్డి రాముడు, కొండాపురం నర సింహులు, నాగర్ దొడ్డి తిమ్మన్న ,బజరమ్మ, సుజాత,సువర్ణ రంగమ్మ, తాయమ్మ ,సరోజమ్మ, సువర్ణమ్మ, యశోద, మాణిక్యమ్మ, మదిలేటి ,భాస్కర్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**అడ్డాకుల. మార్చి 17 (ప్రజా జ్యోతి)**

అడ్డాకుల మండలము పొన్నకల్ గ్రామానికి చెందిన సత్యం యాదవ్ ఇటీవల చెట్టు పై నుండి కింద పడి తీవ్ర గాయాలతో హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న అడ్డాకుల మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి సోమవారం 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మన్నెంకొండ యాదవ్, నాయకులు రంజిత్ రెడ్డి, బాగన్న యాదవ్, సత్యన్న యాదవ్, అయ్యప్ప యాదవ్ పాల్గొన్నారు.



# కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా భగత్ సింగ్ కాలనీ కమిటీ అధ్యక్షులు ఎముక జంగయ్య

కల్వకుర్తి మార్చ్ 17 ప్రజా జ్యోతి

కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని విద్యానగర్ భగత్ సింగ్ కాలనీ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కమిటీ అధ్యక్షులు ఎముక జంగయ్య అన్నారు. సోమవారం భగత్ సింగ్ కాలనీ సమస్యల పరిష్కారానికి కాలనీవాసులు అందరు కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జంగయ్య గోపాల్ లు మాట్లాడుతూ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు, మిషన్ భగీరథ వాటర్, అండర్ డ్రైనేజ్, రోడ్డు తదితర సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. ఐక్యమత్యం అందరి సహకారంతో కాలనీ సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకు సాగడంతో పాటు కాలనీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు.ప్రధాన కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తే అభివృద్ధి పథంలో ముందంజలో ఉండవచ్చని, కల్వకుర్తి పట్టణానికి భగత్ సింగ్ కాలనీ నీ ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. కమిటీ ఎన్నిక అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు.



భగత్ సింగ్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

భగత్ సింగ్ కాలనీ గౌరవాధ్యక్షులుగా జయప్రసాద్, అధ్యక్షులుగా ఎముక జంగయ్య, ప్రధాన కార్యదర్శిగా గోపాల్, కోశాధికారిగా నాగభూషణ్, ఉపాధ్యక్షులుగా లింగారెడ్డి, జగదీష్, గౌరవ సలహా దారునిగా శంకర్ నాయక్, కార్యదర్శులుగా రాజు,మహేష్, చంద్రశేఖర్, అమర్‌నాథ్ రెడ్డి, సాయిబాబు, పరిపూర్ణాచారి, లక్ష్మారెడ్డి, సలహా దారులుగా గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, సుల్తాన్, ప్రచార కార్యదర్శిగా బాలయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్‌గా శివ, లా ఏ ఆర్డర్ కార్యదర్శిగా గౌతమ్, కార్యవర్గ సభ్యులుగా జోగిరెడ్డి, వెంకట రామకృష్ణ, రాజు, బాలరాజు, చిరంజీవి, తిరుపతయ్య తధితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేత.

నర్వ మార్చి 17 ( ప్రజా జ్యోతి )

క్షేత్రస్థాయిలో ప్రజారోగ్యం కోసం పాటుపడుతున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ సిఐటియు మండల అధ్యక్షురాలు పద్మా, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం నర్వ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తాసిల్దార్ మల్లారెడ్డి కి పలు రకాల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలతో అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి మనెమ్మలు మాట్లాడు తూ ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులకు, బాలింతలకు ,పిల్లలకు అనేక సేవలందిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశ వర్కర్లకు ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న ఆశా వర్కర్ లతో వెట్టి చాకిరీ చేయించుకోవడం జరుగుతుంది.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని చెప్పి,ఆశాల సమస్యలు పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింద న్నారు. కాంగ్రెస్ అధికారం లోకి రాకముందు మేం అధికారంలోకి వస్తే ఆశాల సమస్యలను పరిష్కరించి ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు




చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఆ రోజు ఇచ్చిన హామీ నేటికీ హామిగానే మిగిలిపోయిందన్నారు. ఈ అసెంబ్లీ సమావేశంలో ఆశాలకు కనీస వేతనాలు పెంచాలని పిక్స్ వేతనం 18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆశాలకు హెల్త్ ఇన్సూరెన్స్ 50 లక్షలు కల్పించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్ రూ 5 లక్షలు చెల్లిస్తూ, ప్రస్తుతం ఇస్తున్న పరిదోషకాల్లో సగం పెన్షన్ చెల్లించేందుకు నిర్ణయించాలన కోరారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ సి నాయకురాలు మనెమ్మ,ప్రమీల,తిరుపతమ్మ,పార్వతమ్మ అన్ని సెంటర్ల ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేసిన బాసు హనుమంతు నాయుడు

- బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మరణించగా పార్టీ తరఫున రెండు లక్షల రూపాయలు చెక్కును అందజేత
- కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన జంపన్న కుటుంబం
- బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళ అండ ఉంటుంది

గద్వాల( ప్రజా జ్యోతి) మార్చ్ 17:

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని జాంపల్లె గ్రామానికి చెందిన జంపన్న అనే బిఆర్ఎస్ కార్యకర్త కొద్దిరోజుల క్రితం రైలు ప్రమాదంలో మృతి చెందారు.వారు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా సభ్యత్వం నమోదు చేసుకోవడంతో,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు వారి స్వగృహానికి వెళ్లి,మృతుని భార్య పద్మమ్మకు 2లక్షల ప్రమాద భీమా చెక్కును అందజేసిన గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బాసు హనుమంతు నాయుడు అనంతరం జంపన్న చిత్రపటానికి బాసు హనుమంతు నాయుడు పూలమాల వేసి,నివాళులర్పించారుహనుమంతు నాయుడు మాట్లాడుతూ మాట్లాడు తూ బి ఆర్ఎస్ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తలకు అండగా నిలవాల నే లక్ష్యంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలన్నీ సంచల నాత్మకమేనన్నార పోరాడి సాధించుకున్న తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పదేళ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధితో పాటు రాష్ట్రాన్ని



దేశానికే ఆదర్శంగాతీర్చిదిద్దారన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, నమ్ముకొని ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. రెండు లక్షల బీమా చెక్కు నివ్వడంతో జంపన్న కుటుంబ సభ్యులు కేటీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మోనేష్,నూర్ పాషా,డి. శేఖర్ నాయుడు,శ్రీ రాములు, వెంకటేష్ నాయుడు,గంజీపేట రాజు,ఎస్.రాము నాయుడు, బాసు గోపాల్,రాజు నాయుడు తిరుమలేష్, మునిమౌర్య, అబ్రహం, రవీందర్, నక్క రవి, శివ, రాజు,నల్ల గట్ల రాముడు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి17:

సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ బాధితుల నుండి 09 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ,ఎస్సై లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామ రస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించు కోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోనుకారదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీ గారు సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరిం చాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. ఒకవేళ ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారం ఫిర్యాదు దారులకు ఫోన్ ద్వారా తెలియజేయాలని ఎస్పీ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని,పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు .ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## రైతుల ఆవేదన విని స్పందించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

- అలంపూర్ అభివృద్ధిని మరచిన ఎమ్మెల్యే విజయుడు,ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 17:



అలంపూర్ నియోజక వర్గంలోని శాంతి నగర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఏస్ .ఏ.సంపత్ కుమార్ ని అయిజ మండలం మరియు ఆర్డీఎస్ కాలువ ఆధారిత రైతులు కలిసి ఎండా కాలం రాకముందే. ఆర్డీఎస్ నీటిని ఆపేశారు అని దాని వల్ల మా పంటలు ఎండీ పోతున్నాయి అని అక్కడి ప్రజలు వాపోయారు. స్పందించిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ సంపత్ కుమార్ వెంటనే సంబధిత అధికారులకు ఫోన్ చేసి ఆర్డీఎస్ నీటి సమస్యను తీర్చాలి అని కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు న్యాయం చేసి ఆదుకోవాలి కోరారు.అలంపూర్ ప్రాంతం పట్ల నీటి సమస్యల పట్ల అవగాహన ఉన్న సంపత్ కుమార్ లాంటి నాయకుడు ఓటమి పాలవడం నీటి వసతులు,సాగు త్రాగు నీరు పైన కనీస పరిజ్ఞానం లేని వారిని అలంపూర్ ప్రజలనుపట్టించుకోకుండా కేవలం కర్నూల్ లో నివాసం అంటూ అలంపూర్ అభివృద్ధి నీ మరిచిన ఎమ్మెల్యే విజయుడు ఎమ్మెల్సీ చాల్లా వెంకట్ రాంరెడ్డి , లాంటి అసమర్ధ నాయకుల వల్ల అలంపూర్ ప్రాంతం మరింత వెనకకు వెళ్ళింది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## మూడు నెలలుగా రాని వేతనాలు

- పారిశుద్ధ్య కార్మికుల నిరసన.
- ఎంపీడీవో కు వినతి పత్రం అందజేత.



**నర్వ మార్చి 17 ( ప్రజా జ్యోతి )**

మూడు నెలలుగా తమకు వేతనాలు రావడం లేదని దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని పారిశుద్ధ్య కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే జీతాలు చెల్లించాలని నర్వ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట పారిశుధ్య కార్మికులు సోమవారం నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాసులు కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ గత మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించక పోవడంతో కుటుంబ పోషణ చాలా ఇబ్బందిగా మారిందని వాపోయారు. మూడు నెలలుగా జీతాలు చెల్లించకుంటే మా కుటుంబాల జీవనం ఎలా సాగుతుందని ప్రశ్నించారు.నిత్యం పారిశు ద్ధ్యం చేపడుతూ స్వచ్ఛతకు కృషి చేస్తున్న తమను మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తమ సమస్యను ఎంపీడీవో, ఇతర అధికారుల దృష్టికి తీసుకెళ్లిన రేపు, మాపు అంటూ మూడు నెలలుగా కాలయాపన చేస్తున్నారన్నారు. మేము జీతాలు లేక అవస్థలు పడుతున్నామని, ఏ నెల జీతం ఆ నెలే వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల పారిశు ధ్య కార్మికులు రామచంద్రి, నరసింహులు గౌడ్, శివ ప్రసాద్, ఎల్లప్ప, హన్మంతు కటిక నర్సోజి తదితరులు పాల్గొన్నారు.

## టీజీపీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటిన సునీత

-తల్లిదండ్రుల సహకారులతో నేను ఉద్యోగం సాధించా
-హాస్టల్ వార్డెన్ పోస్ట్ రావడం చాలా సంతోషంగా ఉంది సునీత



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 17:**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో టీజీపీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటిన ఐజ మండల కేంద్రంలో ఎస్సీ కాలానికి చెందిన, జి దేవన్న, రాణేమ్మ దంపతుల కుమార్తె జీ సునీత. సోమవారం టీజీపీఎస్సీ విడుదల చేసిన ఫలితాల్లో యువతి సత్తా చాటింది. హాస్టల్ వెల్ఫేర్ ఫలితాల్లో కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించింది. సునీత మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులు సహకారం అండదండలతో ఎలాంటి శిక్షణ తీసుకోకుండా ఇంటి దగ్గరే కష్టపడి చదువుతూ ఉద్యోగాలకుసన్నద్ధమైనట్లు తెలుపుతూ టీజీపీఎస్సీ ఫలితాల్లో హాస్టల్ వార్డెన్ పోస్ట్ రావడం చాలా ఆనందం గా ఉందని సునీత సంతోష వ్యక్తపరుస్తూ తెలిపారు. నా తల్లి దండ్రులు ఇంటిదగ్గర చదువుతున్నప్పటికీ నన్ను డిస్టర్బ్ చేయకుండా నాకు ఏమి కావాలో అన్ని విధాలుగా సహకరించిన ందుకు నేను జాబు కొట్టడం జరిగిందని తెలియ పరచింది. సునీతను బంధువులు, గ్రామ ప్రజలు మరియు పెద్దలు ఆమెను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు


**కల్వకుర్తి మార్చ్ 17 (ప్రజా జ్యోతి)**



ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కల్వకుర్తి తాసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు అనుబంధం ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగినది. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని 17 డిమాండ్లు గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రస్తుత కాంగ్రెస్ గవర్నమెంట్ కు అనేకమార్లు విన్నవించుకున్న సమస్యలు పరిష్కరించడానికి అధికారులు కానీ ప్రభుత్వంగానే చర్యలు తీసుకోవడం లేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు అన్నారు .2023 సెప్టెంబర్ లో 15 రోజులు ఆశ వర్కర్స్ పనులు బంద్ చేసి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపట్టారని కోటి వద్ద జరిగిన సమ్మె సందర్భంగా హెల్త్ కమిషనర్ శ్రీనివాసరావు తో జరిగిన చర్చల సందర్భంగా ఒక ఐఏఎస్ స్థాయి అధికారితో కమిటీ వేస్తామని ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అదేవిధంగా విధి నిర్వహణలో చనిపోతే 50 లక్షల ఇన్సూరెన్స్ మట్టికరుసులకు 50,000 ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ నెరవేరలేదని అదేవిధంగా ఫిక్స్ వేతనం 18000 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి దఫ దఫాలుగా ఆశ వర్కర్స్ అనేక రూపాల్లో ఆందోళనలు చేపట్టారని కానీ ఏ ఒక్క సమస్య ఇప్పటివరకు పరిష్కారం కాలేదని అన్నారు. ధర్నా చేపట్టిన ప్రతిసారి పై అధికారులు వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న పోరాటాలకు అడ్డు తగిలె చర్యలకు పాల్పడుతున్నారని మిమ్ములను తొలగిస్తామని కచ్చితంగా పని చేయాల్సిందేనని వారికి అడిగే హక్కు లేనట్లుగా నెలల తరబడి బిల్లులు పెండింగ్లో పెట్టి ఇవ్వకుండా నోరు మూసుకొని పని చేయాల్సినట్లుగా బానిసల్లాగా భావిస్తున్నారని గ్రూపులలో రేపు పనిలోకి రాకుంటే శాశ్వతంగా మిమ్మల్ని తొలగిస్తామని వాయిస్ మెసేజ్లు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నారని అవి మానుకోకపోతే రాబోయే రోజుల్లో పై అధికారుల వేధింపుల పైన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. రెండు మూడు సంవత్సరాల నుండి లెప్రసీ సర్వేలడబ్బులు ఇప్పటికీ ఇవ్వలేదని వెంటనే పాత బకాయిలన్నీ చెల్లించి ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కల్వకుర్తి తాసిల్దార్ ఇబ్రహీంకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రఫికసుల్తానా, కార్యదర్శి సుభద్ర, భాగ్యలక్ష్మి, అంజమ్మ, సరోజ ,హుస్సేనమ్మ, శైలజ ,సదాలక్ష్మి, హసీనా ,చంద్రమ్మ, పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ సిద్ధ లింగేశ్వర స్వామి రథోత్సవం

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,మార్చి 17 (ప్రజా జ్యోతి):**



శ్రీ పశ్చిమాద్రి సంస్థాన విరక్తి మఠంలో శ్రీ సిద్ధ లింగేశ్వర స్వామి వారి జాతర ఉత్సవాలలో భాగంగా గురువారం స్వామివారి రథోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. నారాయణపేట జిల్లా మాగనూర్ మండలంలోని నేరడగం గ్రామంలోని శ్రీ పశ్చిమాద్రి సంస్థాన విరక్తి మఠంలో మహా తపస్వి శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా గురువారం తెల్లవారుజాము నుండి శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామివారిని దర్శనం చేసుకునేందుకు ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి విచ్చేసిన వేలాది మంది భక్తులతో ఆలయం కిటకిటలాడింది. జాతర ఉత్సవాల సందర్భంగా శ్రీ సిద్ధిలింగేశ్వరస్వామి వారికి తెల్లవారుజాము నుండి ప్రత్యేక అభిషేకాలతో పాటు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన రథోత్సవ కార్యక్రమం సందర్భంగా శ్రీ సిద్ధిలింగేశ్వరస్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సాయంత్రం శ్రీ సిద్ధి లింగేశ్వరస్వామి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవం చుట్టూ ప్రదర్శనలు చేసి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని రథంపై ఉంచి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మఠాధిపతులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ సిద్ధిలింగేశ్వరస్వామి వారి రథోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన వేలాదిమంది భక్తులు స్వామి నామాలు స్మరిస్తూ రథంను లాగేందుకు పోటీ పడుతూ రథోత్సవాన్ని లాగారు. భక్తుల శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి నామస్మరణలతో శ్రీ పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠం మారుమోగింది. శ్రీ సిద్ధి లింగేశ్వరస్వామి జాతర ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖులు శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా గురువారం జరిగినటు వంటి స్వామివారి రథోత్సవ కార్యక్రమంలో మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.కొండయ్య పాల్గొని శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామివారి రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ రాంలాల్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన మఠాధి పతులు, రాజకీయ ప్రముఖులు, వేలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**అలంపూర్, మార్చి 17(ప్రజా జ్యోతి) :**



ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో సోమవారం ఆశ వర్కర్లు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి.నరసింహ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఆశా వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. వారికి కనీస వేతనం రూ.18 వేలు చెల్లించి, పని భారం తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు సంబంధించిన కనీస వేతనం గురించి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఆశ వర్కర్లకు సంబంధించిన కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాల పైన అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి న్యాయం చేయాలని తెలిపారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దారు మంజులకు అందజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు చిట్టెమ్మ, శివలింగమ్మ, శ్యామల, జయమ్మ, మంజుల, నాగలక్ష్మమ్మ, మమత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ విద్యార్థులకు కంటి పరీక్షలు చేయాలి

**-జిల్లా వైద్యాధికారి కెవి.స్వరాజ్యలక్ష్మి**

నాగర్ కర్నూల్,మార్చ్ 17 ప్రజాజ్యోతి

దృష్టిలోపమున్న విద్యార్థిని విద్యార్థులకు మళ్లీ కంటి పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె వి.స్వరాజ్యలక్ష్మి అన్నారు.సోమవారం తాడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కేజీబివి పాఠశాలలలో దృష్టిలోపం గుర్తించిన విద్యార్థులకు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాదికారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం రాష్ట్రీయ బాలస్వస్థ్య కార్యక్రమం కింద రెండు విడతలుగా జిల్లాలోని విద్యార్థులకు కంటి పరీక్షలు నివాహించి 1,893 విద్యార్థిని విద్యార్థులకు దృష్టి లోపాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని,దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు తిరిగి నాగర్కర్నూల్,అచ్చంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రులలో కంటి వైద్యం నిపుణులచే మళ్ళి పరీక్షలు చేయించాలని అధికారులను ఆదేశించారు. నాగర్ కర్నూలు జిల్లాకు మొదటి విడతగా 891 కంటి అద్దాలు వచ్చాయని వీటిని ఆర్ బి ఎస్ కే మొబైల్స్ హెల్త్ టీమ్ల ద్వారా పాఠశాలలకు పంపించి విద్యార్థులకు అందజేస్తామన్నారు. తాడూరు



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19 కేజీబీవీ పాఠశాలలో 14 మంది విద్యార్థులకు అద్దాలను అందజేయడం జరిగిందని కంటి అద్దాలను ఎలా ధరించాలి,ఎలా తీయాలి,గీతలు పడకుండా ఏవిధంగా చూసుకోవాలనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు,విద్యార్థులు ఏమైన కంటి లోపాలు,సమస్యలు ఉంటే వెంటనే ఉపాధ్యాయుల ద్వారా ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# బాలలు తప్పనిసరిగా పాఠశాలలో చదవాలి ఏసీపీ శ్రీరామ్ ఆర్య

నాగర్ కర్నూల్, మార్చ్ 17 ప్రజాజ్యోతి

బాలలందరూ పాఠశాలలలో తప్పనిసరిగా చదువుకోవాలని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఏసీబీ శ్రీరామ్ ఆర్య అన్నారు.రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రటరీ గారి ఆదేశాల మేరకు చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ స్కీం పై అవగాహన కార్యక్రమాన్ని తెలకపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల గురించి వివరిస్తూ బాలబాలిలు తప్పనిసరిగా పాఠశాలలకు వచ్చి చదువుకోవాలని,ఫోన్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలని,ఫోన్లో వచ్చిన మెసేజ్లను గాని, వీడియోలను గాని ప్రతి దానిని ఇతరులకు ఫార్వర్డ్ చేయడం గానీ వాటిని తిరిగి రిప్లై ఇవ్వడం గానీ చేయరాదని, మారకద్రవ్యాలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నత స్థితిని పొందాలని అన్నారు. ముఖ్యంగా మైనర్ బాలికల పై జరుగుతున్న లైంగిక వేధింపులకు పోక్సో చట్టం అడ్డుకట్ట వేస్తుందని, అమ్మాయిలు తమకు ఏ విధమైన సమస్యలు ఉన్న




షీ టీంకు గాని, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గాని సమాచారం ఇవ్వాలని ఉచిత న్యాయ సహాయం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి లబ్ధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడుపి. శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, ప్యారా లీగల్ వాలంటీర్లు జి.బాలస్వామి, సి.అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికల విద్య బలోపేతమె లక్ష్యం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

నాగర్ కర్నూల్, (టౌన్)మార్చ్ 17 ప్రజా జ్యోతి

బాలికల విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీ లక్ష్యమని అందుకు అనుగుణంగానే జిల్లా కేజీ వీవీల్లో చదువుతున్న బాలికలు ఉత్తమ ప్రతి కనబరుస్తున్నారని మరింత ప్రతిభను చాటేలా వార్శికోత్సవాలు నిర్వహించడం ఎంతో అవసమని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. ప్రతి సంవత్సరం 100% ఫలితాలను సాధిస్తున్న ఈ కేజీబీవీ ఈ ఏడాది కూడా అదే విజయాన్ని కొనసాగించాలని డిఈఓ అన్నారు. డిఈఓ తమ విద్యాభ్యాసం అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ కలలు కన్న ప్రతి ఒక్కరు వాటిని నిజం చేసుకున్న ధైర్యం పట్టుదల కలిగి ఉండాలని,మీరు ఎక్కడ నుండి వచ్చారు అనేది ముఖ్యం కాదు,మీ లక్ష్యం ఎంత గొప్పదో దానికోసం ఎంత కృషి చేస్తున్నారో అదే నిజమైన విజయాన్ని నిర్దేశిస్తుందని అన్నారు.అనంతరం వివిధ క్రీడలు,సాంస్కృతిక



కార్యక్రమాల్లో ప్రతిమ ప్రతిభ కనపరిచిన బాలికలకు మెమెంటోలు అందించారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన తోటి స్నేహితులు

రాయపోల్ మార్చి 17 ప్రజా జ్యోతి.

రాయపోల్ మండల పరిధిలోని మంగాజ్ పల్లి ఎస్సీ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రామ్మోల్ల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన తోటి స్నేహితులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న 2001 - 20002 బ్యాచ్ కి చెందిన స్నేహితులు తోటి స్నేహితుని కుటుంబాన్ని పరామర్శించి, 15,000/- వేల రూపాయలు, 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, శ్యామ్ రావు, జనార్దన్, గ్రామస్తులు కొమ్ము కుమార్, కొన్నింటి నరసింహులు, ఎల్లం, గణేష్, రమేష్, ప్రసాద్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన వట్టెం వెంకన్న స్వామి బ్రహ్మోత్సవాలు



నాగర్ కర్నూల్, మార్చి 17 ప్రజా జ్యోతి

ఈనెల 12వ తేదీ నుండి వారం రోజులపాటు వైభవంగా జరుగుతున్న వట్టెం శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం పలు ప్రత్యేక కార్యక్రమాలతో ముగిసినట్లు దేవాలయ ప్రధాన అర్చకులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ముగింపు రోజు స్వామివారి పుష్కరిణిలో ఉత్సవమూర్తులకు శంకుచక్ర నామాలకు చక్రస్థానం చేయించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అనంత నర్సింహారెడ్డి, సందడి రామచంద్రా రెడ్డి ,బండారు రాజశేఖర్, కొత్త రామచంద్రారెడ్డి, గుబ్బ సత్యం, నరేందర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,భాస్కరాచారి,వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగు యూనివర్సిటీ పేరును కొనసాగించాలి

**-వాసవి యువసేన అధ్యక్షుడు ప్రసాద్ కుమార్**





నాగర్ కర్నూల్, టౌన్-మార్చ్ 17 ప్రజా జ్యోతి

పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును మార్చడం తగదని వాసవి యువనేత అధ్యక్షుడు యువసేన అధ్యక్షుడు చెర్వ ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టరేట్ ఏవో కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు వల్ల వచ్చిన ఇబ్బంది ఏమి లేదని, ఎన్టీఆర్ పార్క్,నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, రాజీవ్ గాంధీ ఎయిర్పోర్ట్, అనేక మంది వ్యక్తులకు సంబంధించిన పార్కులు, యూనివర్సిటీలు, కాలేజీలు ఉన్నాయని వాటి పేర్లను మార్చకుండా కేవలం పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరును మార్చడం బాధాకరమని, యధావిధిగా తెలుగు యూనివర్సిటీ పేరును పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరుతో కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో పుల్లూరు బండ త్రికుటేశ్వరాల యంలో కోటి తలంబ్రాల దీక్ష

**– రామకోటి రామరాజు కృషికి ఘన సన్మానం**

రాయపోల్ మార్చి 17 ప్రజా జ్యోతి



భద్రాచల దేవస్థాన సీతారాముల కల్యానానికి గోటి తలంబ్రాలు అందించాలని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ శ్రీకారం చుట్టింది. గత 26సంవత్సరాల ఆధ్యాత్మిక కృషి, పట్టుదలను గుర్తించి భద్రాచల దేవస్థాన గోటి తలంబ్రాల కార్యక్రమం ముచ్చట గా మూడో సారి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు 250 కిలోల వడ్లను అందించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామకోటి రామరాజు గారు గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే గోటి తలంబ్రాలు ఓలిపిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం నాడు సిద్దిపేట మండలం పుల్లూరు బండ త్రికుటేశ్వర దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇందులో 100మందికీ పైగా భక్తులు పాల్గొని 3గంటలపాటు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజు గారికి అక్కడే అందజేషి రామభక్తిని చాటుకున్నారు. మేము భద్రాచల వెళ్ళలేకున్న మా తలంబ్రాలు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి అద్భుత అవకాశం కల్పించినందుకు ఆలయ నిర్వాహకులు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బాలకిషన్, భక్తులు పాల్గొన్నారు.

## పట్టణ క్యాంపు కార్యాలయంలో జాబ్ మేళా





హుస్నాబాద్, మార్చి 17 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో సోమవారం ఏర్పాటు చేసిన జాబ్ మేళలో టెక్ జెనిక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వహించిన ఇంటర్వ్యూలో 60 మంది హాజరు కాగా అసెంబ్లీ ఆపరేటర్లుగా, ప్రొడక్షన్ లైన్ ట్రైనీలుగా, క్రెడిట్ కార్డు సేల్స్ లో, టేలీ కాలర్ జాబ్స్ కొరకు 23 మంది ఎంపికైనట్లు ఆ సంస్థ డైరెక్టర్ కొండా శ్యాంసుందర్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్య వాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, మేకల వీరన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షర జ్ఞానంతోనే మహిళల చైతన్యానికి నాంది

**– దళిత ఆదివాసి లేడీ ఎంటర్ ఫెన్యూర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి. ఎన్ రత్న.**

రాయపోల్ మార్చి 17 ప్రజా జ్యోతి



అక్షర జ్ఞానంతోనే మహిళలు చైతన్యవంతులు అవుతారని ఆడపిల్లలు అందరూ చదువుకొని అందరూ ఎదగాలని సమాజంలోని పురుషులతో పాటు అన్ని రంగాలలో రాణించాలని దళిత ఆదివాసి లేడీ ఎంటర్ ఫెన్యూర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.ఎన్. రత్న, విద్యావేత్త డా. కొరవి వినయకళ అన్నారు. ఆదివారం స్ఫూర్తి భవన్ ఖైరతాబాద్, హైదరాబాద్ లో ఆదర్శ సేవా సమితి ఎన్జీవో ఆధ్వర్యంలో సుధామాల అంజలి కుమారి అధ్యక్షతన ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న మహిళలకు సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు పుట్టినప్పటి నుండి అనేక అవమానాలకు, దాడులకు, అత్యాచారాలకు గురవుతున్నారని మహిళలు అంటేనే బానిసలుగా చూస్తున్న ఈ దేశంలో మహిళా సాధికారత సాధిస్తేనే మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతినిత్యం మహిళలపై దేశవ్యాప్తంగా ఎన్నో దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని రోజు రోజుకి మహిళల పట్ల హింస పెరిగిపోతుందని మహిళలకు రక్షణ కరువైం దన్నారు. లింగ వివక్ష లేకుండా స్త్రీ పురుషులకు సమాన హక్కులను కల్పించి స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించే విదంగా చూస్తే మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పాటు సమానంగా అభివృద్ధి చెందగలుగుతారు. మహిళలంటేనే చిన్న చూపు చూస్తూ కేవలం పురుషులకు సేవ చేయడానికి, ఇంటి పని, పిల్లల ఆలన పాలన చూసుకోవడానికి పరిమితం చేస్తున్నారు.భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా డా. బి.ఆర్ అంబేద్కర్ పార్లమెంటులో పురుషుల తోపాటు సమానంగా మహిళలకు హక్కులు కల్పించాలని హిందూ కోడ్ బిల్లు ప్రవేశపెడితే మహిళల అభివృద్ధిని, మహిళ సాధికారత జీర్ణించుకోలేక ఆ బిల్లు వీగిపోయేటట్లు అప్పటి రాజకీయ నాయకులు చేయడం బాధాకరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన మహిళలపై దాడులు మాత్రం అరికట్టలేకపోతున్నారు. మహిళ సాధికారత సాధించి పురుషులతో పాటు సమానంగా చూసిన రోజే నిజమైన మహిళ దినోత్సవం అన్నారు. టి యు జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, కళాకారుడు డోలక్ యాదగిరి వేముల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.రామరాజుకు 250కిలోల వడ్లను అందించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామకోటి రామరాజు గారు గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే గోటి తలంబ్రాలు ఓలిపిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం నాడు సిద్దిపేట మండలం పుల్లూరు బండ త్రికుటేశ్వర దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇందులో 100మందికీ పైగా భక్తులు పాల్గొని 3గంటలపాటు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజు గారికి అక్కడే అందజేషి రామభక్తిని చాటుకున్నారు. మేము భద్రాచల వెళ్ళలేకున్న మా తలంబ్రాలు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి అద్భుత అవకాశం కల్పించినందుకు ఆలయ నిర్వాహకులు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బాలకిషన్, భక్తులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన సత్తెమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మార్పీఎస్ మండలం నాయకులు

రాయపోలు మార్చి 17 ప్రజా జ్యోతి:



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి మనోధైర్యాన్ని కల్పించడం జరిగిందని రాయపోల్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి అన్నారు. సోమవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సత్తెమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన సత్తమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో అండగా నిలవాలని రాయపోల్ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రూ.6 వేల నగదు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ నాయకులు సిఆర్పి యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి, అయ్యగల్ల రవి, బండ్ల స్వామి, అంజయ్యల రవి, ఆంజనేయులు, అంకగళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడులు పంపిణీ

**– దొమ్మాట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాసిత్.**

రాయపోల్/ దౌల్తాబాద్ మార్చి 17 ప్రజా జ్యోతి:



దొమ్మాట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ఎల్లవేళలా కృతజ్ఞతగా ఉంటామని వారి సహకారంతో విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత చదువులు చదువుకోవాలని దొమ్మాట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాసిత్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం దొమ్మాట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దొమ్మాటలో పది,తొమ్మిది, ఎనిమిదవ తరగతి విద్యార్థులకు దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు స్వామి, మండల ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, మైనారిటీ నాయకులు ఖాసిం, గ్రామ అధ్యక్షులు బి. స్వామి,ఇమ్రాన్,యాదగిరి,నర్సింలు, సాయిలు, రమేష్ ల సహకారంతో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. పాఠశాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తున్న నాయకులను అభినందించారు. పదవ తరగతి వార్షిక పరీక్షలలో 91 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.5 వేల నగదు పురస్కారం ప్రకటించిన నాయకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వర్,మధురకవి,యాదగిరి,కిషన్ రెడ్డి, సత్యనారాయణ, రాజు, రమేశ్ ,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదపుటంచున చెరువు ఆనకట్ట ప్రైవేటు వ్యక్తులు యదేచ్ఛగా మొరం తరలింపు

**- ఆనకట్టను ఆనుకొని లోతైన బావుల గోతులు తీస్తున్నా పట్టించుకోని అధికారులు**

అందోలు, మార్చ్17 (ప్రజా జ్యోతి):

చెరువులోని నీళ్లను పదిలంగా ఉంచడానికి చెరువుకు ఆనకట్టే ఆధారం అలాంటి కట్ట ప్రక్కనే ప్రైవేటు వ్యక్తులు మొరం కోసం లోతైన గుంతలు తోడుతుండడంతో చెరువు కట్ట భవిష్యత్తు ప్రమాదకరంగా మారుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. మండలంలోని కన్సాన్ పల్లి శివారులో ఉన్న కొండాన్ చెరువు నుండి ప్రైవేటు వ్యక్తులు భారీగా మోరాన్ని తరలిస్తున్నారు. ప్రభుత్వ పనుల సాకుతో అనుమతులు లేకపోయినా చెరువులో బావుల వంటి పెద్ద పెద్ద గోతులు తీస్తూ యదేచ్ఛగా మట్టి దందా చేస్తున్నారు. కట్టకు ఆనుకొని లోతైన గోతులు తీస్తూ ఆనకట్ట మన్నికను ప్రమాదకరంగా మారుస్తున్నారు. చెరువుకట్టకు ఆనుకుని లోతైన గుంతలు తీయడం వల్ల భవిష్యత్తులో కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అధికార పార్టీకి చెందిన ఓ కాంట్రాక్టర్ గ్రామంలోకి రాకపోకల కోసం నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు కోసం ఈ మొరాన్ని తరలిస్తుండడంతో



అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామంలో వేస్తున్న రోడ్డుకు మరో చోటు నుండి మొరం తరలించాలని చెరువు కట్టకు ఆనుకొని లోతైన గోతులు తీయవద్దని, అలా తీసిన గోతులను వెంటనే పూడ్చాలని కోరుతూ, అధికారులు ఈ విషయంలో చర్యలు తీసుకోని చెరువు మన్నికను కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# భక్త మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

**- బ్రహ్మశ్రీ గురురాజు శర్మకు సన్మానం...**

నారాయణఖేడ్:

మున్సిపల్ పట్టణంలోని వెంకటాపూర్ చౌరస్తాలో గల భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం సంకష్ట చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్త మార్కండేయ చంద్రమౌళీశ్వర స్వామికి గణపతి పూజ, లింగాభిషేకం, మహాహారతి కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ పురోహితులు బ్రహ్మశ్రీ గురురాజు శర్మ దంపతులను, పద్మశాలి సంఘం కోశాధికారి చిప్ప అనంతం దంపతులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయం భూమి పూజ మొదల నుండి ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు బ్రహ్మశ్రీ గురురాజు పురోహితుల బృందం నుండి అందించిన సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. అత్యంత నియమ నిష్ఠలతో బ్రహ్మ సూత్ర లింగాన్ని ఆలయంలో ప్రతిష్టించడంతోపాటు ఆలయాన్ని



సుందరంగా నిర్మించడంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి ఆ భక్త మార్కండేయుడి కృపాకటాక్షాలు ఎల్లవేళలా భక్తులపై ఉండాలని బ్రహ్మశ్రీ గురురాజు శర్మ అన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చిప్ప అనంతం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహ కమిటీ బాధ్యులు, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన నల్ల పోచమ్మ జాతర ఉత్సవలు



**- విద్యుత్ దీపాలతో పుష్పాలతో అందంగా ముస్తాబైన ఆలయం**

**- మూడు రోజులపాటు కొనసాగుతున్న జాతర మహోత్సవం**

కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి17


మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ తునికి నల్ల పోచమ్మ జాతర మహోత్సవ కార్యక్రమం సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంబమైంది ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప రాజేష్ విగ్నేశ్వర్ పంచామృతాభిషేకం గణపతి పూజ, ధ్వజారోహణం. తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని అందంగా ముస్తాబు చేశారు అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



నిర్వహించారు మహిళలు అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు మరో మూడు రోజులపాటు జాతర ఉత్సవం కొనసాగుతుందని ఈవో రంగారావు సీనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి తెలిపారు భక్తుల సౌకర్యం కోసం జాతరలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు అలాగే పోలీసు శాఖ సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు ఆలయ ప్రాంగణంలో సమాచార కేంద్రం వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు తెలిపారు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జాతర మహోత్సవాన్ని విజయవంతం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ కమిటీ చైర్మన్ లు గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, చల్లా మల్లేశం ,గ్రామ పెద్దలు కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,సాయిలు, మహేందర్ రెడ్డి, ప్రభాకర్ చారి, కిరణ్ గుప్తా, మధు గౌడ్, సతీష్ గౌడ్ ప్రవీణ్ గౌడ్ చల్లా కుమార్. గ్రామ పెద్దలు ప్రముఖులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరకట్నం వేధింపులకు గృహిణి ఆత్మహత్య

కంగ్టి,మార్చి 17(ప్రజాజ్యోతి)



వరకట్నం వేధింపులకు వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన కంగ్టి మండల పరిధిలో భీమ్రా గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. కంగ్టి ఎస్సై విజయ్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భీమ్రా గ్రామానికి చెందిన బోండ్ల పండరి రెడ్డి2022 సంవత్సరంలో నాగన్‌పల్లి గ్రామానికి చెందిన మహేశ్వరి (22)కి వివాహం జరిగింది. గత కొంతకాలంగా బోండ్ల పండరి రెడ్డి తన భార్యకు వరకట్నం వేధింపులకు గురి చెయ్యగా పలు సందర్భా ల్లో గ్రామస్తులు వారిని సముదాయించిన కూడా వారి తీరు మారక పోవడంతో మహేశ్వరి మనస్థాపం చెంది సోమవారం ఉదయం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో కుటుంబీకుల ఫిర్యాదుతో స్థానిక ఎస్సై విజయ్ కుమార్, నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించి వరకట్నం వేధింపులకు గురిచేసిన భర్త బోండ్ల పండరి, మృతురాలి మామ గంగారెడ్డి, బావ బసిరెడ్డి లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు . మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మహిళా మృతిపై గ్రామం లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన రాజిరెడ్డి



కొల్చారం (ప్రజాజ్యోతి):

వాణిజ్య వ్యాపార కేంద్రమైన రంగంపేట గ్రామానికి ఎన్ఆర్ ఈజీఎస్ పథకం ద్వారా మంజూరైన 2.50 లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం నాడు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేష్ గౌడ్‌లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్, ఎస్సీ సెల్ నాయకులు మారెల్లి అనిల్, వెంకట గౌడ్ ,విజయ్ కుమార్, బాయిని లలిత, చిలక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ న్యాయవాదిగా శివ నూరి శోభన్ గౌడ్ నియామకం

మెదక్ (ప్రజాజ్యోతి )



సెక్రెటరి లీగల్ సెల్ అథారిటీ, లీగల్ అఫైర్స్ లెజిస్లేటివ్ అఫైర్స్ అండ్ జస్టిస్ తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా సీనియర్ సివిల్ కోర్టు మరియు జూనియర్ సివిల్ కోర్టు మెదక్ నందు ప్రభుత్వం తరపున వాదించుటకు శివ నూరి శోభన్ గౌడ్ న్యాయవాదిగా నియామకం పత్రం తీసుకున్నారు. ఈ సందర్భంగా శివ నూరి శోభన్ గౌడ్ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# గడువులోపు సీఎంఆర్ పూర్తి చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**




మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 17,

బ్యాంక్ గ్యారంటీలు, సీఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేయడంలో రైస్ మిల్లర్స్, బ్యాంకర్స్ వేగం పెంచాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఖరీఫ్ 24 -25 సంబంధించి బ్యాంకు గ్యారంటీలు అందజేయడం, సీఎంఆర్ లక్ష్యాల పై బ్యాంకర్స్, రైస్ మిల్లర్స్ తో అదనపు కలెక్టర్ నగేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాల మేరకు ఈరోజు ఖరీఫ్-2024-25 రబీ-23-24 సీ.ఎం.ఆర్ డెలివరీ, ఖరీఫ్ 24 -25 బ్యాంక్ గ్యారంటీ లపై సమీక్ష నిర్వహించు కున్నామని, జిల్లాలో 94 రైస్ మిల్లు కలవని గడువు లోపు సీఎంఆర్ కు పూర్తి చేయాలని ఆదేశించారు, బ్యాంక్ గ్యారంటీలు అందజేయ డంలో బ్యాంకర్లు వేగం పెంచాలని, చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాధికారి సురేష్ రెడ్డి, డిఎం సివిల్ సప్లై, ఎస్ జగదీష్ , ఎల్ డి ఎం నరసింహామూర్తి, సంబంధిత బ్యాంకర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాక్ లాగ్ సీట్ల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం.

**- ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్ష ప్రిన్సిపల్ విజయనిర్మల**




మెదక్ (ప్రజాజ్యోతి)

జిల్లాలో హవేలీ ఘన్పూర్ మండలంలోని తెలంగాణ మహాత్మా జ్యోతిబా. పూలే గురుకుల పాటశాలల్లో 6,7,8,9 తరగతులలో బ్యాక్ లాగ్ సీట్లు భర్తీ కొరకు విద్యార్థిని, విద్యారులు దరఖాస్తు చేసు కోవాలని మెదక్ జిల్లా హవేలి ఘన్ పూర్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ విజయనిర్మల తెలిపారు. ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఏప్రిల్ 20 న ప్రవేశ పరిక్ష ఉంటుందని పేర్కొన్నారు.కాగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 150,000/-, పట్టణ ప్రాంత విద్యార్థులకు 2,00000/- ఆదాయ పరిమితి. మించకూడదని తెలియజేశారు. కావున అర్హులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ప్రిన్సిపాల్ తెలియచేశారు.

# మినీ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు

కొల్చారం (ప్రజాజ్యోతి)

మండలం లోని రంగంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన రంగనాయక, అంబిక మినీ ఫంక్షన్ హాల్ ను సోమవారం నాడు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఏదో ఒక ఫంక్షన్ ఉంటుందని సరైన సౌకర్యాలు లేక ఇబ్బంది పడవలసిన అవసరం లేదని నూతనముగా నిర్మించిన ఈ ఫంక్షన్ హాల్ ఇక్కడ పరిసర ప్రాంతాలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఈ ఫంక్షన్ హాల్ వల్ల నిరుపేదలకు కూడా యజమాన్యం చేయూత నివ్వాలన్నారు. వ్యాపారం సమృద్ధిగా సాగి మరో మెట్టు ఎదిగేందుకు ఈ ఫంక్షన్ హాల్ వారికి తొలిమెట్టు కావాలని అన్నారు. ఫంక్షన్ హాల్ యజమానులైన తాజా మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొమ్ముల రవీందర్ గౌడ్ లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి ఫంక్షన్ హాల్ ప్రారంభించిన ముఖ్య అతిథులకు యాజమాన్యం శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం



లో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మారెల్లి అనిల్, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గోండ కృష్ణ, మాజీ సర్పంచ్ శ్రీశైలం, నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ దుర్గేష్ గౌడ్, రమేష్ బీసీ సెల్ నాయకులు వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పురిడి విజయకుమార్, గాండ్ల కృష్ణ, గోవర్ధన్ రెడ్డి, జంగిటి నాగరాజు నెల్లిరాజు, బోయిని లలిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మై భారత్ నెహ్రూ యువకు కేంద్ర యువక కేంద్ర మెదక్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**- కేంద్ర క్రీడల శాఖ యువజన సర్వీసులు ఉపాధి అఫర్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో**

**- రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ నిర్వహణ**

**- వాలీబాల్ ఫుట్బాల్ కబడ్డీ బ్యాడ్మింటన్ సెటిల్ క్రీడల్లో పోటీలు**

**- యువకులకు యువకులకు 13 నుండి 29 సంవత్సరాలు**



రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 17

మైభారత్ యువభారత్ యువ ఉత్సవ్ యువతనుచైతన్య పంచడానికి క్రీడలు యువజన సర్వీసుల శాఖ స్వయం ఉపాధి అవేర్నెస్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశంలోని యువతకు ఆటల ద్వారా స్ఫూర్తి కలిగించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని సిద్దిపేట నెహ్రూ యువ కేంద్ర అధికారి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలుపుతూ రామాయంపేట పట్టణంలో గత 40 సంవత్సరాలుగా క్రీడలకు ప్రోత్సహిస్తూ అనేక శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్న యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ క్లబ్ కు మెదక్ జిల్లాస్థాయి స్పోర్ట్స్. మీట్ కార్యక్రమాన్ని నెహ్రూ యొక్క కేంద్ర ఆధ్వర్యంలో స్థానిక యువజ్యోతి నిర్వహిస్తుందని తెలిపారు మెదక్ జిల్లా స్థాయి ఈ పోటీలలో వాలీబాల్ కబడ్డీ ఫుట్బాల్ బ్యాట్మెంటన్ సెటిల్ పోటీలను 13 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వరకు యువకుల కు బాలురకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఉచిత గాని క్రీడాకారులకు క్రీడలు నిర్వహిస్తామన్నారు భోజన సదుపాయము కల్పించడంతోపాటు క్రీడల్లో పాల్గొన్న వారికి కూడా కేంద్ర మంత్రిత్వ శాఖ క్రీడల వారి సర్టిఫికెట్ అందజేస్తామన్నారు క్రీడల్లో పాల్గొన్న వారికి అలాగే విజేతలకు మెరిట్ సర్టిఫికెట్ మెమోటోస్ అందజేయడం జరుగుతుందన్నారు ఈ క్రీడల్లో పాల్గొనడానికి స్థానిక రామాయంపేట యువజ్యోతి కోఆర్డినేటర్ సత్యనారాయణకు పేర్లు అందజేయాలని కోరారు 9 0 00752850 ఫోన్ నెంబర్ కు తెలియజేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు 18 మార్చి చివరి తేదీ కాగా 19 20 తేదీల్లో క్రీడలు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# చిరుత పులిపిల్లల కదలికలపై నిఘ ఐసిఎల్ సిమెంట్ కర్మాగారం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు





**-వెల్లడించిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పిర్యా నాయక్**

తాండూర్ మార్చి 17 ప్రజా జ్యోతి:

తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామ సమీపంలోని ఐసిఎల్ సిమెంట్ కర్మాగారం వద్ద చిరుత పులి పిల్లల సంచరిస్తున్నాయని ఫిర్యాదు మేరకు తాండూర్ ఫారెస్ట్ అధికారులు మూడు సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు సెక్షన్ అధికారి పీర్యా నాయక్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి జంతువులు సంచరించడానికి ముఖ్యమైన ప్రదేశాలను గుర్తించి ఏర్పాటు చేశామని చెప్పారు. అందులో వేసవి తీవ్రత అధికంగా ఉండడంతో మంచి సదుపాయం ఉన్న ప్రాంతానికి వచ్చే అవకాశం ఉందనే అనుమానంతో సీసీ కెమెరా అమర్చుమన్నారు. అలాగే అడవి ప్రాంతం నుండి వచ్చే దారిలో కూడ సీసీ కెమెరాతో నిఘా పెట్టామని అటవి శాఖ సెక్షన్ అధికారి పిర్యా నాయక్ పేర్కొన్నారు. సీసీ కెమెరాల నిఘా సుమారు 30 మీటర్ల వరకు ఉంటుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఫారెస్ట్ శాఖ బీట్ అధికారి మల్లయ్య, కంపెనీ సెక్యూరిటీ విభాగం సిబ్బంది ఉన్నారు.

# మోమిన్ పేట్ మండలం దుర్గం చెరువుగ్రామ మాజీ ఉప సర్పంచ్ ఎర్ర కిష్టయ్య గుడుపల్లి శ్రీనివాస్ ఇటీవల మరణించడం

**మోమిన్ పేట్ మార్చ్ 17 (ప్రజా జ్యోతి)**

ఈరోజు వాళ్ళ ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులని పరామర్శించి అనంతరం దేవరాంపల్లి గ్రామ BRS పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి మరదలు, నాయకులు అరవింద్ రెడ్డి చిన్నమ్మమాధవి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన వికారాబాద్ జిల్లా BRS పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ఈ కార్యక్రమంలో BRS పార్టీ మండల అధ్యక్షులు వెంకట్, AMC మాజీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, మండల యువజన విభాగం అధ్యక్షులు తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ కుశల్ కుమార్, సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు హరి శంకర్, దుర్గం చెరువు గ్రామ పార్టీ అధ్యక్షులు క్రిష్ణ, దేవరాంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు అబ్రహం, మాజీ దేవాలయ చైర్మన్లు శివ కుమార్, రాజేశ్వర్, మహిపాల్, మాజీ వార్డ్ మెంబెర్లు మహబూబ్, కిష్టయ్య, మహేందర్ రెడ్డి, భోజిరెడ్డి, డైరెక్టర్ పాపి రెడ్డి, మండల సోషల్ మీడియా అధ్యక్షులు సహేందర్, నాయకులు శ్రీనివాస్, ముత్యం రెడ్డి,







నాగయ్య,మురళి మోహన్, నరేందర్, మహేందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను తొలగిస్తే కఠిన చర్యలు తప్పవు. ధారూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి రాజేందర్.

**ధారూర్ మర్చి 17( ప్రజా జ్యోతి )**

అటవీలో ఉన్న చెట్లను తొలగించిన నరికి వేసిన సహించేది లేదని అటవీ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ధారూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి రాజేందర్ అన్నారు.ధారూర్ అటవీ శాఖ రేంజ్ పరిధిలోకి రాస్న%శీ%,కమల్ పూర్,జంటుపల్లి,తిమ్మాయి పల్లి, గంగా సాగర్,రెల్లగడ్డతండా,అటవీ భూమి 8284.37 అటవీ భూమి ఉన్నట్లు తెలిపారు.ఆయా గ్రామాలకు చెందిన కొంతమంది అటవీలో ఉన్న చెట్లను పాడు చేయాలనే ఉదేశ్యంతో రాత్రి వెళ్లలో అటవీలో నిప్పు పెట్టడం చేస్తున్నట్లు అలాగే జేసీబీ డోజర్లు ఉపయోగించి చెట్లను తొలగించడం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని వారిపై నిఘా పెట్టినట్లు అయన తెలిపారు.యాలాల్ మండలంలో ఉన్న కొంతమంది అటవీ భూమిలో కొంతమంది మంది రైతులకు అసెస్మెంట్ పట్టాలు ఇవ్వడం జరిగిందని ఎవారి భూమి ఎక్కడ ఉందొ అనేది ఇంకా నిర్ధారణ కాలేదని పట్టాలు పొందిన వారు అటవీలో ఎక్కడ పడితే అక్కడ సాగుచేసుకోవడకోసం ప్రయత్నాలు చేస్తున్నారని ఇదే అదునుగా భావించిన మరి కొంతమంది మంది అటవీలోని చెట్లను నరికి వేస్తున్నారని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొంటామని అసెస్మెంట్ పొందిన రైతులు 18 నెలల్లోగా భూమిని తన ఆధీనంలోకి తీసుకోవాలని లేనియెడల అది ప్రభుత్వ భూమి గానీ పరిగణించడం జరుగుతుందని తెలిపారు.కొందరు అక్రమంగా చెట్లను నరికి అడవిని నాశనం చేసి సాగుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందని అతి వ్యక్తులపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్వే నంబర్ 24,152,167,264,39,40,51,52,లో రాత్రి వేళల్లో నిప్పు పెడుతూ





యంత్రాలతో చెట్లను తొలగిస్తున్నారని చట్ట వ్యతిరేక పనులు మానుకోవాలని హెచ్చరించారు. గ్రామాలలో ఉన్న విద్యావంతులు మేధావులు యువత సమాచారాన్ని ఇచ్చి అటవీ ప్రాంతాన్ని వన్యప్రాణులను కాపాడాలని ఫారెస్ట్ రేంజ్ అధికారి కోరారు.రాత్రి వేళలో సిబ్బంది ద్వారా నిఘా ఏర్పాటు చేసినట్లు అటవీ ప్రాంతంలో యంత్రాలు ప్రజలు దొరికిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సిసి కెమెరాల నిఘాలో తాండూర్ పల్లెలు వేగ నియంత్రణ కోసం బారికేట్ల ఏర్పాటు

**-మాజీ ఎంపీటీసీ సాయి రెడ్డి 50 వేల విరాళం**

**-కరణ్ కోట్ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**


**తాండూర్ మార్చి 17 ప్రజా జ్యోతి :**

తాండూరు మండలం కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రోడ్డు మార్గాలతో పాటు పలు గ్రామాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూరు డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి, రూరల్ సిఐ నగేష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కరన్ కోట్ ఎస్సై విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ తాండూర్ మండలం కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు ప్రధాన రోడ్డు మార్గాలను కవర్ చేసే విధంగా మొత్తం 88సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం కరన్ కోట్ రోడ్డు మార్గంలోని ప్రధాన చౌరస్తాల వద్ద 40 సీసీ కెమెరాలు, ఇదివరకు చించోళ్లి రోడ్డు మార్గంలో 48 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియత్రన, ప్రమాదాలు జరిగిన సమయంలో అత్యంత వేగంగా కేసులను ఛేదించడం కోసం సీసీ కెమెరాల పాత్ర ఎంతగానో ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రజలకు రక్షణ వలయంగా కూడా సిసి కెమెరాలు ఉపయోగ పడతాయన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు పోలీసులకు సహకరిస్తే ప్రశాంతవంతమైన వాతావరణంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోతుందన్నారు. సైబర్ నేరాల నియంత్రణ




కోసం ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా ప్రధాన రోడ్డు మార్గాల వద్ద కొన్ని గ్రామాలు ఉండడంతో వేగంగా వచ్చే వాహనాలను నియంత్రించడం కోసం బార్కెట్లు సైతం ఏర్పాటు చేయడం సంతోషక రమన్నారు. పోలీసుల విధులకు ఏమాత్రం ఆటంకం కలిగించకుండా పోలీసుల సహకారం తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాలు బార్కెట్ల ఏర్పాటుకు సహకరించిన కంపెనీ నిర్వాహకులు, బ్యాంకు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గౌతాపూర్ మాజీ ఎంపిటిసి సాయి రెడ్డి తనవంతుగా సీసీ కెమెరాల ఏర్పాటు కోసం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి చేతుల మీదుగా రూ 50 విరాళం అందజేశారు. అనంతరం ఎస్సై విఠల్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి 50 వేల రూపాయలతో గౌతపూర్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఉపయోగించామన్నారు. పోలీసులకు సహకరించిన ప్రజాప్రతినిధులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ట్రైనింగ్ ఎస్ఐలతో పాటు ఏఎస్ఐ లు హెడ్ కానిస్టేబుల్ ఇతర పోలీసులు ఉన్నారు.

# కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్



**బషీరాబాద్ మార్చి 17 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం కుపన్ కొట్ గ్రామంలో సొమవారంరోజు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు బియ్యని పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్ ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో 3100 న్యూ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది అన్నారు,10 సంవత్సరాలు బి ఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలించి ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేకపోయిందని మార్కెట్ వైస్ ఛైర్మన్ చందర్ నాయక్ పేర్కొన్నారు. ఎలక్షన్లో ప్రభుత్వం ఏర్పడితే తెల్ల రేషన్ కార్డు పంపిణీ చేస్తామని అన్నారు. ఆ మాట ప్రకారమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డులకు ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ ఝుంకా బాయి గ్రామ పెద్దలు, యువకులు రేషన్ కార్డు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి**



**కోడంగల్ మార్చి 17 ప్రజా జ్యోతి న్యూస్ :**

కోడంగల్ బాలికల ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూడాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు, కొడంగల్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నిర్మాణ పనులను కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నిర్మాణ పనులు నిర్దేశించిన సమయానికి పూర్తయ్యే విధంగా చూడాలన్నారు, విద్యార్థులకు తరగతి గదులు సౌకర్యవంతంగా ఉండే విధంగా నిర్మించాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎంఈవో రామ్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రశాంత్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# సంతోషంగా బర్త్ డే సెలబ్రేషన్

**కుత్బుల్లాపూర్,మార్చి17 (ప్రజా జ్యోతి):**

భౌరంపేట్లో నివాసం ఉంటున్న రాజశేఖర్, నర్సమాంబ దంపతులకు ఇద్దరు అబ్బాయిలు. ఫస్ట్ అబ్బాయి హృతిక్, సెకండ్ అబ్బాయి కార్తిక్. సోమవారం రోజున కార్తిక్ అబ్బాయి బర్త్ డే సంతోషంగా జరుపు కున్నారు. ముందుగా కేక్ కట్ చేసి బాబుకు తినిపించి అక్షంతలు వేసి హ్యాపీ బర్త్ డే అని విషెస్ చెప్పారు.తర్వాత మామయ్య భీంరాజ్,అత్తమ్మ అన్నపూర్ణ, అల్లుడు గున్నేష్, రాధ ,మరియు దగ్గర బంధువులు, మిత్రులు సత్యనారాయణ, వినోద్ అందరూ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇంటికి వచ్చిన అందరికీ స్వీట్స్‌తో పాటు మీల్స్ అరేంజ్ చేశామని రాజశేఖర్ చెప్పారు

## నిరంజన మఠంలో ఘనంగా ఆరాధనోత్సవం

**– పూజ్య శ్రీమాన్ జగద్గురు డాక్టర్ సిద్ధ లింగ మహాస్వామి ఆధ్వర్యంలో :**



కొడంగల్ మార్చి 17 ప్రజా జ్యోతి న్యూస్ :

కొడంగల్ నిరంజన మఠంలోఘనంగా ఆరాధనోత్సవం నిర్వహించారు. ఆరాధన కార్య క్రమంలో వీరశైవ సమాజం కొడంగల్ నియోజకవర్గం అధ్యక్షు లు శ్రీ విజయ వర్ధన్ కోవూరు పాల్గొన్నారు. కొడంగల్ నియోజక వర్గం వీర శైవుల సభ్యుల ఆధ్వర్యం లో ఆరాధనోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి అనం తరం లింగాష్టం, దిల్వార్చన , లింగస్తుతి పారాయణం నిర్వహిం చారు అనంతరం పల్లకి సేవ, అన్నప్రసాద వితరణ భావించారు కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ వీరసేవ సమాజం అధ్యక్షుడు కొవురు విజయవర్ధన్ , రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్ గుర్నాథ్ రెడ్డి తో పాటు వీరశైవ సమాజం సభ్యులు సూరారం రాకేష్, గంటి సర్వేశ్ , బుక్క బాల ప్రకాష్ తోబాటు తదితర వీరశైవ సమాజం ప్రముఖులు , ప్రముఖ నాయకులు ముఖ్య నాయకులు తదితర వీర శైవ సమాజం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

**– సుచిరిండియా అధినేత లయన్ కిరణ్**




బంజారాహిల్స్,మార్చి17(ప్రజాజ్యోతి) :

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని సుచిరిండియా అధినేత లయన్ కిరణ్ అన్నారు. సోమవారం బంజారాహిల్స్ రాడిసన్ బ్లూ హోటల్ లో డాక్టర్ లయన్ కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ప్రముఖులు సినీనటుడు సయ్యద్ సోహెల్ ముస్లిం పెద్దలు, రాజకీయ నాయకులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా లయన్ కిరణ్ మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవా దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. అనాథ ముస్లిం బాలలకు ఇఫ్తార్ విందుతో పాటు బట్టలు పంపిణీ చేశారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న వారు రంజాన్ పండుగ ప్రజల జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను ప్రార్థిస్తున్నామని తెలిపారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి మొబైల్ అధికంగా వాడే వాళ్లే మోసపోతున్నారు

**– ఐవీఎఫ్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు దుస్తుల పంపిణీ**

**– ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక కార్యచరణ చేపడతాం**

**– జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**



తాండూరు మార్చి 17 ప్రజా జ్యోతి:

తాండూరు పట్టణంలో రోజురోజుకు పెరిగిపోతున్న వాహనాల రద్దీ కారణంగా ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఆటో డ్రైవర్లు పోలీసులకు సహకరించాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి సూచించారు. సోమవారం తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) తెలంగాణ రాష్ట్ర యూత్ కార్యదర్శి రొంపల్లి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూరు డిఎస్పి బాలకృష్ణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తాండూర్ నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లకు దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులకు సహకరించి ట్రాఫిక్ రూల్స్ ను తప్పనిసరిగా పాటించాలి అన్నారు. తాండూరు పట్టణంలో వాహనాల రద్దీ అధికంగా ఉండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం అందరు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా యూనిఫామ్ ఎంతో అవసరమని యూనిఫామ్ అందించిన రొంపల్లి సంతోష్ కుమార్ ను ఎస్పీ అభినందించారు. దీంతో పాటు శాంతి భద్రతల పరిరక్షకు కూడా సహాకారం అందిస్తామన్నారు.ఆటో డ్రైవర్లు కూడా పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెబర్ క్రైం డీఎస్పీ ప్రశాంత్ రెడ్డి, రూరల్ సీఐ నగేష్, పట్టణ సీఐ సంతోష్ కుమార్, ఎస్ఐ రమేష్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జయప్రసాద్, కార్యదర్శి అనిల్ కుమార్, డాక్టర్ శివకుమార్, పోలీసు శాఖ సిబ్బంది. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేసారం గ్రామంలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని



మోమిన్ పేట్ మార్చి 17 ప్రజా జ్యోతి )

గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా ఎంపీవో కు,, పంచాయతీ కార్యదర్శి కి మెమోరాండంలి సీపీఎం నాయకులు గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ... గ్రామాల్లో పేద ప్రజల సమస్యల పట్ల ఈ పాలకుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు ప్యాకెట్లు మెడికల్ కిడ్స్ ఇవ్వాలి. వీధిలైట్లు సిసి రోడ్లు మరియు స్మశాన వాటికకు రోడ్డు కరెంటు వాటర్ సప్లై కల్పించాలని,లైబ్రరీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, పల్లె దవకనులో కనీస సౌకర్యాలు కరువు పట్టించుకోని మెడికల్ అధికారులు గ్రామ చెరువు మరియు చెరువు శిఖరం భూమిని కబ్జా చేసి నీటిని వాడుకుంటున్న హిలక్ వెంచర్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి ఇన్ని జరుగుతున్న గాలికి వదిలేసిన పంచాయతీ కార్యదర్శి... మండల, జిల్లా అధికారులు వెంటనే గ్రామని సందర్శించి పై సమస్యలు ఉంటేనే పరిష్కరించాలి సిపిఎం డిమాండ్. ఈ కార్యక్రమం లో సీపీఎం జిల్లా కార్య వర్గ సభ్యులు ఎరుకల సత్యనారాయణ, గ్రామ యువకులు ఆనంద్ మనయ్య,స్టాలిన్, నర్సింహులు, ఆనంద్,సుకుమార్, ప్రభాకర్, సురేందర్,ఉదయ్ కిరణ్ సురేష్ మహేందర్ భూమయ్య, అనిల్ అరుణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కరపత్రం ఆవిష్కరణ





కొడంగల్ మార్చ్ 17 ప్రజా జ్యోతి న్యూస్ :

2025-26 వ విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు గాను కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కరపత్రాన్ని కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీ ఎ. తిరుపతి రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి మరియు కడా ప్రత్యేక అధికారి శ్రీ వెంకట్ రెడ్డి గార్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పనితీరు, విద్యార్థుల ప్రగతి పట్ల సంతృప్తిని వ్యక్తం చేసారు. కళాశాలలో అదనపు గదుల నిర్మాణానికి ఇప్పటికే 8.7 కోట్లు కేటాయించామని, కళాశాల అభివృద్ధికి తాము సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలకు నిధులు కేటాయించినందుకు ప్రభుత్వానికి, కడా అధికారి వెంకట్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొడంగల్ 2008 లో ప్రారంభమై అంచెలంచెలుగా ఎదుగుతూ న్యాక్ బి గ్రేడ్ తో, ఐ. స్. ఓ. గుర్తింపుతో అత్యున్నత విద్యా ప్రమాణాలకు నెలవుగా మారిందని, తమ కళాశాలలో విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం, ప్రయోగశాలలు, డిజిటల్ తరగతి గదులు, అనుభవజ్ఞులైన అధ్యాపక సిబ్బంది ఉన్నారని, అందరికి స్కాలర్ షిప్ మరియు బస్ పాస్ సౌకర్యం, ఉచిత పీజీ మరియు బి. ఎడ్ ఎంట్రన్స్ కోచింగ్ మరియు ఎన్. స్. స్. వంటి సదుపాయాలు కలవని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి తమ లక్ష్యమన్నారు. తమ కళాశాల కోడ్ 3016 అని, దోస్త్ ద్వారా దరఖాస్తు చేయునపుడు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. ఇతర వివరాలకు 8008391979 మరియు 9100491107 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా నవీన ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు

**కొడంగల్ మార్చ్ 17 ప్రజా జ్యోతి న్యూస్ :**

కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ పాఠశాల సోమవారం పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు, కార్యక్రమానికి ముఖ్యఅథిగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాములు, నవీన ఆదర్శ పాఠశాల ఫౌండర్ వెంకటయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ రాజులు హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని కోరారు,నవీన ఆదర్శ పాఠశాల ప్రారంభం నుండి ఈ పదవ తరగతి బ్యాచ్ తో 28వ బ్యాచ్ పూర్తవుతుందన్నారు, ప్రణాళికతో చదువుకుని భవిష్యత్తులో మంచిస్థానాల్లో నిలబడాలని సూచించారు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదివి భవిష్యత్తులో రాణించాలన్నారు, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు, పరీక్షల సమయంలో ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు, అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ



అలరించాయి. అంతకుముందు ప్రిన్సిపల్ డివీ నరేష్ రాజ్ కు విద్యార్థులు పూలమాల సాలువల తో ఘనంగా సత్కరించారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కోసం ప్యాడులు, పెన్నులు అందించారు, కార్యక్రమంలో కరాటే మాస్టర్ జి. సురేష్ కుమార్. ఉర్దూ ఉపాధ్యాయులు హకీమ్. వైస్ ప్రిన్సిపాల్ సంతోష. శ్రీనివాస్. ఉపాధ్యాయులు. విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ పై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు

**– భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు,సుధీర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి17( ప్రజా జ్యోతి )**

హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ ని కించపరుస్తూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన అసభ్య, అనుచిత వ్యాఖ్యలపై ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపిన కార్పొరేటర్ సుజాత నాయక్. గత కొంత కాలంగా ఎమ్మెల్యే మాటలతో అవమానించాడని, ఇప్పుడు తనపై అసభ్యకర పదజాలంతో దూషిస్తున్నాడని పోలీస్ స్టేషన్లో కంటతడి పెట్టిన కార్పొరేటర్ సుజాత నాయక్.ఎల్బీనగర్ లోని డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సుధీర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చిత్రపటాన్ని చెప్పులతో కొడుతూ ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.సుధీర్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ కేసును నమోదు చేయాలని ఎమ్మెల్యే ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బానోతు సుజాత నాయక్ మాట్లాడుతూ గిరిజన మహిళనైన నాకు ఇంత అవమానమా?నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తూ నా కుటుంబాన్ని బజార్లో పడేస్తూ సుధీర్ రెడ్డి ఇంత నీచంగా మాట్లాడతావా? నన్ను మా కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గురి చేశాడని ఆరోపించారు.ఏం మేము రాజకీయాల్లో ఉండొద్దా, గిరిజన బిడ్డనని ఇంత అలుసుగా మాట్లాడతావా, ఎస్సీ ఎస్టీ లు అంటే ఇంత చులకనా, సుధీర్ రెడ్డి నీవు అహంకారం తో మాట్లాడితే మేము పడలా,మీకు భార్య, కోడళ్ళు ఉన్నారు కదా .. వారిని ఎవరైనా అంటే ఇలాగే భరిస్తావా,ఎక్కడో మన్సూ రాబాద్ డివిజన్లో జరిగిన కార్యక్రమంలో నన్ను ఉద్దేశించి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడడం ఏమిటీ అని ఆమె ప్రశ్నించారు.నాకు న్యాయం జరిగేంతవరకు సుధీర్ రెడ్డిని వదిలిపెట్టను అన్నారు.సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ కమిషన్, పోలీసులకు ఫిర్యాదు చేశానని చట్ట ప్రకారం అతని పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.నాకు జరిగిన ఈ అవమానం మరో గిరిజన మహిళకు జరగవద్దని ఇలా అహంకారంతో మాట్లాడే వారిని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. సుధీర్ రెడ్డి కేసు పై నమోదు చేసి అరెస్టు చేసేంతవరకు



ఊరుకునేది లేదన్నారు. అనంతరం జిహెచ్ఎంసి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆయన ఇంట్లో కూడా ఆడవాళ్లు ఉన్నారు కదా ఇలా మాట్లాడతారా అని ప్రశ్నించారు. మనసురాబాద్ లో జరిగిన గొడవకు సుజాత నాయక్ కి ఏం సంబంధం అని ప్రశ్నించారు.తోటి కార్పొరేట్ అయిన సుజాత నాయక్ కి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఒకవైపు అసెంబ్లీ నడుస్తుంటే అక్కడికి వెళ్లకుండా సుధీర్ రెడ్డి రోడ్లపై చిల్లర కొట్లాటలు చేస్తున్నాడని విమర్శించారు.బీజేపీ - బీఆర్ఎస్ వాళ్ళ చిల్లర గొడవలను కాంగ్రెస్కు అంటిస్తున్నారని విమర్శించారు.ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్, చెన్నగోనీ రవీందర్ గౌడ్, కుట్ల నర్సింహా యాదవ్, డైరెక్టర్లు బుడ్డ సత్యనారాయణ, పాశం అశోక్ గౌడ్ నేలపాటి రామారావు, డీసీసీ అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మహిళా నాయకురాళ్ళు కళ్లెం సుజాత రెడ్డి, అక్కనపల్లి రాజేశ్వరి, రజినీరావు, వసంత, భాను, అనసూయ, మణి శ్రీ మమత, నాయకులు దాము మహేందర్ యాదవ్ తోకటి కిరణ్, గోపాల్ ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, ఉమేష్ గౌడ్, గణేష్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఓరుగంటి నరేష్, రవీందర్ గౌడ్,కారుకొండ శివకుమార్, జక్కా సందీప్ , ఎస్కే మున్నా తదితరులు ఉన్నారు.

## బంగారి వెంకటేష్ ఉధారతా..! తిరుమలాపూర్ పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ

**– బంగారి వెంకటేష్ ను ప్రశంసించిన ఎంఈఓ సుధాకర్**

**రాజాపూర్, మార్చ్ 17(ప్రజాజ్యోతి):**



బీఆర్ఎస్ రాజాపూర్ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్ తన ఉధారతను చాటుకున్నారు. తిరుమలాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 20వేల రూపాయల తన సొంత ఖర్చులతో సౌండ్ సిస్టం, ఆంప్లి వైర్ ను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు అడిగిన వెంటనే సౌండ్ సిస్టంను అందించడం పట్ల బంగారి వెంకటేష్ ను మండల విద్యాధికార సుధాకర్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ బంగారి వెంకటేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పాపయ్య పి ఈ టి రాములు గ్రామ పెద్దలు,చుక్క నర్సిములు యువజన సంఘాల నాయకులు పోలేపల్లి నరేష్, మైపాల్ కాకర్జలా ప్రకాష్, మల్లి గోపాల్ నందరం శ్రీధర్ విద్యార్థులు గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి బీసీలు ఋణపడి ఉంటారు

**– టిపిసిసి ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్ యాదవ్**

**హైదరాబాద్, మార్చి 17 (ప్రజా జ్యోతి) :**



దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణనను చేపట్టి బీసీ బిల్లుకు ఆమోదం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని టిపిసిసి ఓబిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్ యాదవ్ అన్నారు. అన్ని వర్గాలకు కాంగ్రెస్ నుంచే న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం శాసన సభలో కీలక బిల్లులను బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఒక బిల్లు, ఎస్సీ వర్గీకరణ, దేవాదాయ చట్ట సవరణపై బిల్లులను ప్రవేశ పెట్టడం హర్షణీయం అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, దేవాదాయ చట్ట సవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ సభలో ప్రవేశపెట్టడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. కేంద్రం 9వ షెడ్యూల్ లో చేర్చి పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించి బిజెపికి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. అలాగే తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టే బిల్లును కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కాగా ఈ బిల్లులకు సభలో ఆమోదం లభించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపు కుంటున్నారని అన్నారు. విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చినప్పుడే ఆ వర్గాలు నిజంగా హ్యాపీగా ఫీల్ అవుతాయన్నారు. స్థానిక సంస్థల్లో, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 42 శాతం రిజర్వేషన్ ఫలితాలు అందినప్పుడు సంతోష పడతాయని అభిప్రాయపడ్డారు. ఆ ఫలితాలు వారికి అందాలని ఆకాంక్షించారు. నిరుద్యోగులకు యువ వికాసం పేరుతో రూ.3 లక్షలు అందజే యడం హర్షనీయమన్నారు.

## లారీ డీ కొని వ్యక్తి మృతి

**– చేవెళ్ల గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు.**



**చేవెళ్ల మార్చి 17(ప్రజా జ్యోతి):**

లారీ ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాగిర్తి సాయికుమార్ తండ్రి వెంకటయ్య, వయసు 23 చేవెళ్ల గ్రామానికి చెందిన యువకుడు. సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో హీరో హొండా గ్లామర్ బైక్ నంబరు టీఎస్ -06-ఈఅర్ -8085 ఖానాపూర్ గేటు దగ్గరికి వెళ్లి తిరిగి వస్తుండగా ఖానాపూర్ మిర్జాగూడ గేటుకు మధ్యలో వెనకాల చేవెళ్ల వైపు వస్తున్న అశోక లెల్యాండ్ లారీ నంబరు ఏపి -07-టీటీ -9619 లారీ డ్రైవరు అతివేగంగా వచ్చి సాయికుమార్ నడుపుతున్న బైకును వెనక వైపు నుండి ఢీకొట్టగా సాయికుమార్ లారీ కిందపడి తలకాయ మొత్తం నుజ్జు నుజ్జు అయి అక్కడికక్కడే చనిపోయినాడు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. ప్రమాద ఘటన పై బాగిర్తి వెంకటయ్య ఫిర్యాదు మేరకు చేవెళ్ళ పోలీస్‌లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పది పరీక్షల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించాలి

**- ప్రధానోపాధ్యాయులు రామారావు**

**- పదవ తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు**



**చేవెళ్ల మార్చి 17(ప్రజా జ్యోతి):**

పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలో అంతారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. వీడ్కోలు సమావేశం లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు మాట్లాడుతూ 10 ఫలితాల్లో ప్రతి ఒక్కరూ 10 జిపిఏ సాధించి మండలంలోని అంతారం స్కూల్‌ను ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వత్తిళ్లకు లోను కాకుండా పరీక్షలు ప్రశాంతంగా రాయాలని పేర్కొన్నారు. పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి పేరు తీసుకురావాలన్నారు. పదో తరగతిలో మెరుగైన ఉత్తీర్ణత కోసం ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ చైర్మన్ మానెమ్మ, ఉపాధ్యాయులు శివకుమార్, హాథిరామ్, హానీ హైమావతి, బుచ్చిబాబు, అలివేలు మంగ, రేష్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

**- మాదిగ రాజ్యాధికార పోరాట సమితి అధ్యక్షుడు తిమ్మన నవీన్ రాజు**



**హైదరాబాద్, మార్చి 17 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుని ప్రవేశ పెట్టాలని మాదిగ రాజ్యాధికార పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తిమ్మన నవీన్ రాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ అసెంబ్లీ సమావేశాల్లో మాదిగలకి శుభవార్త కాంగ్రెస్ ప్రభుత్వం వినిపిస్తుందని, తెలంగాణలో ఉన్న మాదిగలంతా లక్షల కళ్ళతో ఎదురు చూస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అనుకూలమని ఈ సమావేశంలోనే న్యాయం చేస్తారని తాము సంపూర్ణంగా విశ్వసిస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టంతో పాటు వెంటనే రానున్న జాబు నోటిఫికేషన్ అమలు జరగాలని, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాలలో ఈ నోటిఫికేషన్లలో మాదిగలకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. మాదిగలకు ఈ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నతమైన స్థాయి పదవులు లేవని ప్రభుత్వాని కి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్క కలెక్టర్ మాదిగ, ఒక్క ఎస్పీ మాదిగ, ఆరోగ్య రంగంలో ఒక్క డిఎంహెచ్వో మాదిగ, జడ్పీ సీఈవోలో మాదిగ లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లుని చట్టం చేస్తూనే త్వరలో మాదిగ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి, మాదిగ ఉద్యమకారులకే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.కోటేశ్వర రావు, ఎంఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు బి.ఉపేందర్, హైదరాబాద్ జిల్లా మెడికల్ ల్యాబ్ అధ్యక్షుడు డాక్టర్ శ్యామ్, యువసేన నాయకులు కొత్తపల్లి విజయ్ పాల్గొన్నారు.

## సీఎంసి ఎన్ క్లేవ్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలపై ఎమ్మెల్యే గాంధీకి వినతి పత్రం



**శేరిలింగంపల్లి, మార్చ్ 17 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదుబండ లో గల సిఎంసి ఎనక్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది. దీనిపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది.ఈ సందర్భంగా సీఎంసి ఎనక్లేవ్ రెసిడెన్సీ వెల్ఫేర అసోసియేషన్ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అదేవిధంగా కాలనీ లో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్ల ను వేయాలని అసంపూర్తిగా మిగిలిపోయిన యుజిడి పనులు చేపట్టాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని,విధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని,వాటర్ ట్యాంకర్ల తో కాలనీ లో ఏర్పడిన ట్రాఫిక్ సమస్య ను పరిష్కరించాలని పిఏసి చైర్మన్ గాంధీ ని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్వరలోనే కాలనీ లో పర్యటిస్తానని, సీఎంసి ఎనక్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని.కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను ,యుజిడి, పనులు అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్లను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అసంపూర్తిగా మిగిలిపోయిన యుజిడి, రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సిఎంసి ఎనక్లేవ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీపై చర్యలు తీసుకోవాలి

**- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పోరిక ఈశ్వర్ సింగ్**

**ముషీరాబాద్, మార్చి 17 (ప్రజా జ్యోతి) :**

ఒక వర్గానికే కొమ్ముకాస్తూ ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేస్తున్న తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ రెడ్డిపై విచారణ జరిపించి ప్రభుత్వం అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పోరిక ఈశ్వర్ సింగ్ డిమాండ్ చేశారు. పోలీసు గృహ నిర్మాణ సంస్థలో జరుగుతున్న అన్యాయాలపై సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అందులో భాగంగానే ఓ ఎస్సి సామాజిక వర్గానికి చెందిన డిఈ ఎలక్ట్రికల్ పై కక్షగట్టి బదిలీ చేశారని ఆరోపించారు. తక్షణమే అతనికి ఎలక్ట్రికల్ డ్యూటీ తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హుడైన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని పక్కనపెట్టి తన చుట్టమైన జూనియర్ తులసి రెడ్డికి సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ పోస్ట్ కేటాయించారని అన్నారు. ఆంధ్రలో రిటైర్డ్ అయిన ఆర్.సీ కుమార్ అనే ఉద్యోగిని ఇక్కడ ఫైనాన్స్ అడ్వైజర్ గా ఔట్సోర్సింగ్ కింద నియమించి రూ.2.50 లక్షల జీతం ఇస్తున్నారని ఆరోపించారు. రూ.50, 60 వేలకే పని చేసే తెలంగాణ వాళ్ళు ఉన్నప్పటికీ అతనికి ఎందుకు కట్టబెట్టారని ప్రశ్నించారు. అతన్ని విధుల్లోంచి తొలిగించి , తెలంగాణ వాళ్ళని ఈ పోస్ట్ కు ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను వేధిస్తున్న ఇతనిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి అతని జీతం మొత్తం రికవరీ చేయాలన్నారు. అలాగే ఆంధ్రకు చెందిన రిటైర్డ్ మహిళా ఉద్యోగికి లీగల్ అడ్వైజర్ ఉద్యోగం ఇచ్చి రూ.1.50 లక్షల జీతం ఇస్తున్నారన్నారు. ప్రోటోకాల్ పాటించకుండా స్వాధీనం చైర్మన్ ఛాంబర్ ను ఎండీ తిరిగి అప్పజెప్పాలన్నారు. ప్రస్తుతం తులసి రెడ్డి కొనసాగుతున్న ఐదు పోస్టులను తొలగించి ఒక పోస్టుకే పరిమితం చేయాలన్నారు. ఎస్టీ మహిళ ఉద్యోగిణి కక్ష కట్టి రేంజ్ డివిజన్ కు ట్రాన్స్ఫర్ చేశారని... మరల ఆమెను తిరిగి హెడ్ ఆఫీస్ కు తీసుకురావాలని కోరారు. సీనియార్టీ కమిటీ రిపోర్టు రాకుండా కాలయాపన చేస్తు న్నాడని ఆరోపించారు. సమస్యల ను వారం రోజుల్లో పరిష్కరించ కపోతే రాష్ట్రంలో ఉన్న అన్ని బంజారా సంఘాలు ఏకమై పెద్దెత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.



## ఎస్సీ వర్గీకరణ తర్వాతే నియమకాలు చేపట్టాలి

**- ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతాల శివశంకర్**

**- ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని మండల కేంద్రంలో నిరాహార దీక్ష**

**చేవెళ్ల మార్చి 17(ప్రజా జ్యోతి):**

ఎస్సీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియమకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతాల శివశంకర్ అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం ప్రక్కన చేవెళ్ల మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు ఉరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతాల శివశంకర్, ఎమ్మెస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు. ఇప్పుడు నియమకాలు చేపడితే ఎస్సీ ఎస్సీ ఉపకులాలు తీవ్రంగా నష్టపోతాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని ఉద్యోగ నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మాదిగల సంక్షేమ అభివృద్ధి కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఫలితమే నేటి ఎస్సీల వర్గీకరణ అని గుర్తు చేశారు. కొంతమంది మాదిగలు మందకృష్ణ పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సరికాదు రానున్న రోజుల్లో మాదిగల వారికి బుద్ధి చెప్తారు అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వస్తేనే మాదిగల బతుకుల్లో వెలుగులు వస్తాయన్నారు. ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ జరిగేంతవరకు ఎమ్మార్పీఎస్ పోరాటం ఆగదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో గణపురం అధ్యక్షులు ఈదులపల్లి రాములు, మల్కాపురం అధ్యక్షులు శాంతి కుమార్, గుండాల అధ్యక్షులు కొండాపురం మల్లేష్, గొల్లపల్లి అధ్యక్షులు గాజుల గూడెం వెంకటేష్, అల్లవాడ అధ్యక్షులు శివగల విజయ్ కుమార్, ఎంకేపల్లి అధ్యక్షులు ప్రసాద్ మాదిగ, మల్లేష్ శివ బాల్ లింగం రాజు కుమార్ సత్యానందం గండు అశోక్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# "మాకు ప్రజల శ్రేయస్సు ముఖ్యం " కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

మన్సూరాబాద్ డివిజన్లోని సుమారు రూ:60 లక్షల వ్యయంతో కూడిన సీ.సీ రోడ్డు మరియు ఓపెన్ జిమ్ అమలు అయిన అభివృద్ధి పనులను పలు కాలనీలలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి,వనపల్లి. శ్రీనివాస్ రెడ్డి మరియు కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులు,సభ్యులతో కలిసి ప్రజలు కట్టిన టాక్సెతో వచ్చిన అభివృద్ధి పనులను శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేశారు. శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవం తీసిన కాలనీలు సరస్వతి నగర్ కాలనీ రూ:- 18.లక్షలుసి.సి రోడ్డు.వీరన్న గుట్ట సిసి రోడ్డు రూ:- 10. లక్షలు మరయు పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్ రూ:- 10.లక్షలు.విజయనగర్ కాలనీ వాటర్ స్టాగేషన్ పాయింట్ రూ:- 21.50 లక్షలు తో సి.సి రోడ్డు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ ఈరోజు మేము రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రజా నాయకుడిగా చేసిన అభివృద్ధి పనులను శంకుస్థాపన చేయడం జరిగింది. అదేవిధంగా మీరు ప్రోటోకాల్ పాటించకుండా వ్యవహ రించిన శైలికి, సమయం చెప్పు,స్థలం చెప్పు అక్కడ శంకుస్థాపన ఎలా చేస్తావో చూస్తాం, అని దమ్ము,ధైర్యం ఉందా అని రెచ్చగొట్టే మాటల ధోరణితో కుటిల రాజకీయాలను చేసే ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యేకి, వారి అనుచరులకే సబ్బమని తెలియజేసుకుంటూ, మేము ప్రజలు కడుతున్న టాక్స్ లతో వచ్చిన డబ్బులను కాలనీవాసులతో కలిసి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులతో కలిసి శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన ముందు రోజు ప్రోటోకాల్ పాటించకుండా కాలనీవాసులకు సమాచారం ఇచ్చి, స్థానిక కార్పొరేటర్ అయినటువంటి నాకు సమాచారం లేటుగా ఇవ్వడంతో పాటు ప్రోటోకాల్ ను ఉల్లంఘించి. మీరు ఒకరిగా వెళ్లి శంకుస్థాపన చేసి కాలనీవాసులకు, పత్రిక మిత్రులకు నాకు సమాచారం ఇచ్చారని మీరు చెప్పినది నిజం కాదా అని అన్నారుమేము ఈ రోజ సరస్వతి నగర్ కాలనీలో ప్రజాసామ్యబద్ధంగా కాలనీ ప్రజలతో కలిసి శంకుస్థాపనలు చేస్తుంటే బీఆర్ఎస్ కార్యకర్తలు, దాడులు చేసేందుకు ప్రేరేపించింది మీరు కాదా అని అన్నారు డివిజన్ లో ప్రజలు కడుతున్న



టాక్స్ లతో అభివృద్ధి చేసేందుకు మేము కష్టపడి నిధులు తెచ్చుకుంటే ఆయన ఇవాళ మమ్మల్ని పక్కన పెట్టి శంకుస్థాపనలు చేస్తూ చిల్లరగా వ్యవహరించేది నిజం కాదా అని అన్నారు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి చిల్లర రాజకీయాలు చేయకుండా, ఇకనైనా ఎమ్మెల్యే తమ తీరును మార్చుకుంటే ప్రజా క్షేత్రంలో గౌరవం ఉంటుందని అన్నారు. ఇంకా డివిజన్ లో మరో ఆరు నెలల్లో నువ్వు శాతం పనులను పూర్తి చేసి ఈ పనులకు పర్మిషన్లు ఇచి సహకరించిన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మరయు జిహెచ్ఎంసి కమిషనర్ ప్రతి ఒక్క సర్కిల్ అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార క్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధర్మ రావు, నరసింహ యాదవ్,కడారి యాదగిరి,రోహిత్ పరంకుశం,కోటయ్య .రవి మరియు బిజెపి డివిజన్ అధ్యక్షులు హరీష్ రెడ్డి, రామేశ్వర్, ఆదినారాయణ ,కొండల్ రెడ్డి, యాంజల జగన్,కృష్ణ రెడ్డి, శ్రీధర్ గౌడ్, బాలాజీ నాయుడు, లింగ చారి,సాయి రామ్ గౌడ్,శ్యామ్ సుందర్ రెడ్డి,రమేష్ చారి,నక్క సాయి దీప్,చంద్రశేఖర్ రెడ్డి,రమణ గౌడ్, సోమనాథ్,మోహన్ రెడ్డి, జయ తేజ, .మాధవి,మంగ రెడ్డి,సంపత్ గౌడ్, రోహిత్ రెడ్డి, గోపి,పుట్ట. వెంకట్,సిద్దు మరయు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు గోదావరి నీళ్లు అందించాలని డిమాండ్

**- రోడ్డును దిగ్బంధం చేసిన రైతాంగం పోలీసుల రంగ ప్రవేశం**

**- చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీతో ఆందోళన విరమణ**

**రాయపోల్. మార్చి 17 ప్రజా జ్యోతి:**

తలపున గోదావరి నీళ్లు వస్తున్నప్పటికీ తమ పంట పొలాలకు నీరు రావడంలేదని మెదక్ జిల్లా చేగుంట మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ చౌరస్తాలోని రామయంపేట కెనాల్ వద్ద సోమవారంరోడ్డుపై టెంట్లు వేసి బైఠాయించి సాగు నీటి కోసం పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. చేగుంట- గజ్వేల్ ప్రధాన రహదారి కిలోమీటర్ల పొడవున్న వాహనాలు ఎక్కడెడక్కడ నిలిచిపోయాయి. చేగుంట మండలంలోని పోతన్ పల్లి, పోతంశెట్టిపల్లి, మక్కరాజుపేట, చందాయిపేట , కసాన్ పల్లి, దౌల్తాబాద్ మండలం మాచిన్ పల్లి తదితర గ్రామాలకు చెందిన 500 మంది రైతులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రోడ్డుపై బైఠాయించి తమ పంట పొలాలకు గోదావరి ద్వారా సాగునీరు అందించి తన పంటలను కాపాడాలని రైతులు డిమాండ్ చేశారు. నాయకులు, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు తమ బాధలను దృష్టిలో పెట్టుకొని పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయా గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగా రోడ్డుపై టెంట్ వేసుకొని బైటాయించడంతో కిలోమీటర్ల పొడవునా వాహనాలు ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న తొగుట సిఐ లతీఫ్, ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ లు సంఘటనా స్థలానికి చేరుకొని రైతులను సముదాయించారు. తమకు కాలువల ద్వారా నీరు అందించేందుకు అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరించాలని రైతులు పేర్కొన్నారు. రైతుల డిమాండ్లను సామరస్యంగా పరిష్కరించే విధంగా కృషి చేస్తామని సీఐ రైతులకు



సూచించారు. దీంతో రైతులు రోడ్డుపైనే బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తా.. కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి రామాయంపేట కెనాల్ ద్వారా చేగుంట మండలంలోని పలు గ్రామాలకు గోదావరి సాగునీరు అందించే విధంగా కృషి చేస్తామని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. సాగు నీరు కోసం రోడ్డుపై రైతులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకొని ఆయన ఇందుప్రియల్ చౌరస్తా లో ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు వెళ్లి వారి బాధలను విన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు చేపడుతున్న ఆందోళన న్యాయమేనని, కానీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అన్ని గ్రామాలకు సాగు నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎప్పటికీ సాగునీరు వచ్చే విధంగా వచ్చే సంవత్సరం జనవరి కల్లా రైతులు ఆగాల్సి ఉంటుందని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం రైతులతో కలిసి రామాయంపేట కెనాల్ కాలువను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, రైతులతో పాటు ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలి

## ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, మార్చ్ 17 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆదర్శనగర్, లో ప్లాట్ నెం. 53, స. నెం. 58/1 లో మిరియాల ప్రీతం నిర్మించిన అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని 'ప్రజావాణి'లో జోనల్ కమీషనర్ కు ఫిర్యాదు చేసిన 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి.స్టేటస్కోలో నిర్మాణం చేస్తున్న సందర్భంలో కంటెంప్ట్ కూడా ఫైల్ చేసినా బిల్డర్ బాజాప్తా నిర్మాణం చేశాడని కసిరెడ్డి భాస్కరరెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నాడు.సెల్లార్, అనేక ఫ్లోర్లు నిర్మించడంతో పాటు 53 గజాలు అదనంగా కబ్జా చేశాడనే విషయం టౌన్ ప్లానింగ్ దర్యాప్తులో తేలిందని వెంటనే చర్యలు తీసుకోవాలని 'జనం కోసం' డిమాండ్ చేసింది.హెూటల్ పేరు పెట్టి హెూటల్ నడుపడం లేదని, కోర్టు కేసు దృష్ట్యా అలా నడుపుతున్నట్టు ఫేక్ హెూటల్ సృష్టించాడని 'జనం కోసం' జోనల్ కమీషనర్ కు ఫిర్యాదు చేసింది.వెంటనే ఈ అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేయాలని 'జనం కోసం'అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి జోనల్ కమీషనర్ ను డిమాండ్ చేశారు.

## తాసిల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల ధర్నా

**ఆశా వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి**




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 17 (ప్రజా జ్యోతి):**

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులకు బాలింతలకు పిల్లలకు అనేక సేవలందిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న ఆశా వర్కులతో ఎట్టి చాకిరీ చేయించుకుంటున్నది. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన ఆశల సమస్యలు పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని ఆనాడు హామీ ఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు మేం అధికారంలోకొస్తే ఆశల సమస్యలు పరిష్కరించి పిక్స్ వేతనం 18 వేల రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు ఈరోజు హామీ గానే మిగిలిపోయింది. ఈ అసెంబ్లీ సమావేశంలోనే ఆశలకు కనీస వేతనాలు పెంచాలని పిక్స్ వేతనం 18000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఆశలకు హెల్త్ ఇన్సూరెన్స్ 50 లక్షలు కల్పించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ!! 5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పరిదోషకాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలి. కర్ని పి హెచ్ సి పరిధిలో ఆశల లెప్రసి 2022 నుండి 2025 పెండింగ్ బిల్లులు చెల్లించాలి. తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో పి హెచ్ సి నాయకురాలు గోవిందమ్మ, అమీనా బేగం, యశోద, ఇందిరా, అనిత, పార్వతమ్మ, వెంకట్ లక్ష్మి, వెంకటమ్మ, సుజాత, పద్మ, లక్ష్మి, రసీదా బేగం 80 మంది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.